

డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




అపనమ్మకం రాత్రికి రాత్రే పోయేది కాదు.. ఇరాన్‌తో చర్చలపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్


పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 49 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 16-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఇరాన్‌కు ఇక ఆయుధాలు పంపబోమని చైనా చెప్పింది: ట్రంప్

- తమ మాట విని చైనా వెనక్కి తగ్గిందన్న ట్రంప్
- హర్మూజ్ ను ఇక మూసి ఉంచడం జరగదని ఉద్ఘాటన
- హర్మూజ్ ను తెరిచే ప్రయత్నాలపై చైనా సంతోషంగా ఉందని వెల్లడి
- చర్చలు యుద్ధం కన్నా మంచివని వ్యాఖ్యలు



ఇకపై ఇరాన్‌కు ఎలాంటి ఆయుధాలు పంపబోమని చైనా అంగీకరించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో, వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిని శాశ్వతంగా తెరిచి ఉంచేందుకు తాను చేస్తున్న ప్రయత్నాలకు చైనా మద్దతు తెలిపిందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ - మిగతా 2 లో


## దేశంలో నక్సలిజం అంతమైంది

- మావోయిస్టు ప్రభావిత జిల్లాలు లేవు : కేంద్రం అధికారిక ప్రకటన
- దేశంలో ఇప్పుడు నక్సల్స్ ప్రభావిత జిల్లా ఏదీ లేదు
- మార్చి 31 నాటికి దేశం నక్సల్ నుంచి విముక్తి పొందింది
- ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్?లో హింస నియంత్రణలోకి వచ్చింది- కేంద్రం



ఐదు దశాబ్దాలకు పైగా దేశాన్ని పీడించిన నక్సలిజం అంతమైందని కేంద్రం అధికారిక ప్రకటన చేసింది. దేశంలో ఇప్పుడు నక్సల్స్ - మిగతా 2 లో

## క్రీడా దిగ్గజాలతో నారా లోకేశ్ ముఖాముఖి



సూచనలు, సలహాలు స్వీకరణ

- ఏపీలో క్రీడాభివృద్ధికి పలు సూచనలు, సలహాలు
- పాఠశాల స్థాయి నుంచే శిక్షణ ఇవ్వాలన్న పీవీ సింధు
- వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించాలని మిథాలీ రాజ్ సూచన
- క్రీడాకారులకు ప్రత్యేక కరిక్యులమ్ పరిశీలించాలన్న మల్లేశ్వరి

ఆంధ్రప్రదేశ్‌లో క్రీడారంగానికి పూర్వవైభవం తీసుకొచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా, - మిగతా 2 లో

## పల్లె ప్రజల కోసం 62 అన్న క్యాంటీన్లు ప్రారంభం

- పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి అన్న చంద్రబాబు
- పల్నాడు జిల్లా ధరణికోటలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 62 గ్రామీణ ప్రాంతాల్లో క్యాంటీన్ల ఏర్పాటు
- పేదల ఆకలి తీరినప్పుడే అది నిజమైన అభివృద్ధి అని వ్యాఖ్య
- గత ప్రభుత్వం అన్నదానాన్ని అడ్డుకుందని తీవ్ర విమర్శలు
- రాష్ట్రంలో 269కి చేరిన అన్న క్యాంటీన్ల మొత్తం సంఖ్య



పేదల కడుపు నిండినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎంత

## దొంగల్లా ఎత్తుకెళ్లడం దేనికి?



- పూడి శ్రీహరి అరెస్టుపై పేర్ని నాని నిప్పులు
- పోలీసు వ్యవస్థ దిగజారడం శోచనీయమన్న పేర్ని నాని
- జగన్ చుట్టూ ఉన్నవారిపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మండిపాటు
- పర్యవసనాలను చంద్రబాబు అనుభవించక తప్పదని హెచ్చరిక

వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరి అరెస్టుపై మాజీ మంత్రి పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీడీపీ నేతల కళ్లలో ఆనందం కోసం పోలీసు వ్యవస్థను - మిగతా 2 లో

## మారనున్న లోక్?సభ నియోజకవర్గాల రాజకీయ ముఖచిత్రం

### రాష్ట్రంలో కొత్తగా 9 లేదా 10 లోక్?సభ స్థానాలు



2011 జనగణన ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన - ఉమ్మడి నిజామాబాద్?, ఆదిలాబాద్?, కరీంనగర్? జిల్లాలు వేరుచేసి కొత్తగా మరో రెండు స్థానాలు - మహిళా నేతలకు పెరగనున్న రాజకీయ ప్రాధాన్యత పునర్విభజన బిల్లుతో తెలంగాణలో లోక్?సభ నియోజకవర్గాల రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోనుంది. ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాలను విభజించి కొత్తగా మరో 9 లేదా 10 లోక్?సభ స్థానాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. దీంతో రాష్ట్రంలో లోక్?సభ నియోజకవర్గాల స్థానాల సంఖ్య 17 నుంచి 26 లేదా 27కు పెరిగే అవకాశాలున్నాయి. లోక్?సభ ఎన్నికల్లో హైదరాబాద్? నగరం కీలకంగా నిలుస్తుంది. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 జనాభా లెక్కలను ఆధారంగా తీసుకుంటున్నారు. ఆ సమయంలో తెలంగాణ ప్రాంతంలో పది జిల్లాలున్నాయి. వీటిలో అత్యధికంగా రంగారెడ్డి ఉమ్మడి జిల్లా 52,96,741 జనాభాతో రాష్ట్రంలో మొదటిస్థానంలో ఉండగా, దేశం వ్యాప్తంగా పరిశీలిస్తే 17వ ర్యాంకులో నిలిచింది. ఈ జిల్లా ప్రస్తుతం మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరి, సికింద్రాబాద్? లోక్?సభ నియోజకవర్గాలు పరిధిలో విస్తరించి ఉంది. వీటి పరిధులన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. వాటి స్థానంలో కొత్త లోక్?సభ నియోజకవర్గాలు రానున్నాయి. ఏ ప్రాంతం దేని - మిగతా 2 లో

## భారతీయ అత్తింటి వారిపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రశంసలు



- తన మామగారు అమెరికా ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యతను ఇచ్చారన్న వాన్స్
- ఆయనను చూసి తాను గర్విస్తున్నానని వ్యాఖ్య
- అమెరికా పౌరసత్వం అంటే దేశ ప్రయోజనాలకు కట్టుబడి ఉండటమేనని ఉద్ఘాటన

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తన భారతీయ అత్తింటి కుటుంబంపై ప్రశంసల వర్షం కురిపించారు. జార్జియా యూనివర్సిటీలో - మిగతా 2 లో

## సత్యసాయి జిల్లా పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి



- మృతుల కుటుంబాలకు సానుభూతిని తెలియజేసిన జగన్
- పేలుడు పదార్థాల నిల్వపై కట్టుదిట్టమైన నిఘా ఉండాలని సూచన

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో జరిగిన ఘోర ప్రమాదంపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర దిగ్భ్రాంతి - మిగతా 2 లో

## ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు తగ్గుముఖం

- భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు
- అంతర్జాతీయ పరిణామాలతో మార్కెట్లలో జోష్
- 1,264 పాయింట్ల లాభంతో 78,111 వద్ద ముగిసిన సెన్సెక్స్
- 388 పాయింట్లు పెరిగి 24,231 వద్ద స్థిరపడిన నిఫ్టీ
- మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ షేర్లలోనూ కనిపించిన కొనుగోళ్ల ఉత్సాహం
- బలపడిన రూపాయి, తగ్గుముఖం పట్టిన ముడిచమురు ధరలు




అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను నమోదు చేశాయి. ఇరాన్‌తో వివాదం ముగింపు దశకు వస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సూచించడంతో మదుపర్ల సెంటిమెంట్ బలపడింది. దీంతో - మిగతా 2 లో

## డీలిమిటేషన్ పై తన వైఖరి వెల్లడించిన విజయ్



లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదనపై విజయ్ తీవ్ర వ్యతిరేకత జనాభా నియంత్రించిన దక్షిణాది రాష్ట్రాలకు ఇది పెను శాపమన్న విజయ్ పార్లమెంటులో దక్షిణాది గొంతు బలహీనపడే ప్రమాదం ఉందని హెచ్చరిక కేంద్ర నిధుల కేటాయింపులపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన ప్రతిపాదిత రాజ్యాంగ - మిగతా 2 లో

## మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులపై కేసీఆర్ నిర్ణయం ఇదీ



- మహిళా రిజర్వేషన్ బిల్లుకు కేసీఆర్ సంపూర్ణ మద్దతు
- డీలిమిటేషన్ బిల్లును పరిశీలించాకే నిర్ణయం ఉంటుందని వెల్లడి
- దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడబోమని వెల్లడి

భారత ప్రభుత్వం రేపు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ సీనియర్ నాయకులు కేటీఆర్, హరీశ్ రావులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర రాజకీయాలపై వారి - మిగతా 2 లో

## అదే జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారు

### బీజేపీకి కేటీఆర్ హెచ్చరిక



- మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతిస్తామన్న కేటీఆర్
- డీలిమిటేషన్ బిల్లు పేరుతో దక్షిణాదికి అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక
- బీజేపీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శ

నియోజకవర్గాల పునర్విభజన బిల్లులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే కేసీఆర్ ముందుండి - మిగతా 2 లో

## సీఎం రేవంత్‌పై జీవన్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్

### కేసీఆర్ నన్ను అన్నా అంటాడు నీలా కాదు..

- కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఏకీపారేశారు.
- సీఎం రేవంత్ కనుసన్నల్లో పీసీసీ నడుచుకుంటుందన్నారు .
- రేవంత్ ఇష్టారీతీన వ్యవహరిస్తున్నాడని జీవన్ రెడ్డి మండిపడ్డారు.
- అందుకే 40 ఏళ్ల అనుబంధాన్ని వదులుకున్నాట్లు చెప్పారు
- మరోవైపు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లోకి చేరుతుండటంతో క్యాడర్ లో ఫుల్ జోష్ కన్పిస్తుంది

తెలంగాణలో ప్రస్తుతం రాజకీయాలు జగిత్యాల జీవన్ రెడ్డి చుట్టునే తిరుగుతున్నాయి. ఇప్పటికే కేసీఆర్ బహిరంగ సభకు అన్నిరకాలు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఫామ్ హౌస్ లో కేసీఆర్ ను కలిశాక జీవన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణల పర్వం కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్ గా జీవన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు కాంగ్రెస్ కు తలనొప్పిగా మారాయి. రేవంత్ పోవాలి.. కేసీఆర్ రావాలి అనే స్లోగాన్ ను బలంగా



ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. పీసీసీ ని రేవంత్ ఒక ఆటాడిస్తున్నారంటూ మండిపడ్డారు. ఈ క్రమంలో మరోసారి కేసీఆర్ ను ప్రశంసిస్తు, సీఎం రేవంత్ ను ఏకీపారేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మారిందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ పార్టీ పట్టు కోల్పోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ అధిష్టానం నడుచు కుంటుందని చివాట్లు పెట్టారు. 20 నెలల పాటు కాంగ్రెస్ లో తనకు అనేక అవమానాలు జరిగాయన్నారు. అందుకే 40 ఏళ్ల అనుబంధాన్ని

# క్రీడా దిగ్గజాలతో నారా లోకేశ్ ముఖాముఖి

**మొదటిపేజీ తరువాయి** – రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరుపతిలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులతో ముఖాముఖి నిర్వహించారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారి నుంచి విలువైన సూచనలు, సలహాలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తోందని, మంత్రి లోకేష్ అండగా నిలుస్తున్నారని క్రీడాకారులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు ఇష్టమైన క్రీడలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ వేసవి శిక్షణా శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతిభావంతులను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. అర్జున అవార్డు గ్రహీత కరణం మల్లేశ్వరి మాట్లాడుతూ, ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ తరహాలో ఏపీలోనూ క్రీడాకారుల కోసం ప్రత్యేక కరిక్యులమ్ రూపొందించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో తనకు మంత్రి లోకేష్ అండగా నిలిచారని ప్రముఖ అథ్లెట్ యర్రాజీ జ్యోతి గుర్తుచేసుకున్నారు. అథ్లెటిక్స్‌తో పాటు ఇతర క్రీడలకు మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని కోరారు. డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 421 మందికి ఉద్యోగాలు కల్పించడం పట్ల ఖోఖో క్రీడాకారుడు శివారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని హాకీ క్రీడాకారులను ప్రోత్సహించాలని హాకీ క్రీడాకారిణి రజని కోరారు. 2028 ఒలింపిక్స్‌కు సిద్ధమవుతున్న









తనకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సూర్య చరిష్మ అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో క్రీడారంగం మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తుందని పలువురు క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కిడాంబి శ్రీకాంత్, ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి, లలిత్ బాబు, షేక్ అర్షద్‌తో పాటు పలువురు క్రీడాకారులు, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పాల్గొన్నారు.

# పల్లె ప్రజల కోసం 62 అన్న క్యాంటీన్లు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి** – అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృధా అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని ధరణికోటలో ఏర్పాటు చేసిన గ్రామీణ అన్న క్యాంటీన్‌ను ఆయన కార్మికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసి, అక్కడి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు, క్యాంటీన్‌కు వచ్చిన పేదలకు, కార్మికులకు ఆయనే స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ, "పేదవాడి ఆకలి తీర్చడానికే ప్రజా ప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. ఎన్టీఆర్ రూ.2కే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రతకు నాంది పలికారు. అదే స్ఫూర్తితో సంక్షేమాన్ని కొనసాగిస్తున్నాం" అని అన్నారు. 2024లో అధికారంలోకి రాగానే తొలుత పట్టణాల్లో, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశామని గుర్తుచేశారు. కొత్తగా 62 గ్రామీణ క్యాంటీన్లు ప్రారంభం కావడంతో, రాష్ట్రంలో మొత్తం క్యాంటీన్ల సంఖ్య 269కి చేరిందని, త్వరలో మరో 5 సిద్ధమవుతాయని వివరించారు. అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రోజూ 2.10 లక్షల మంది ఆకలి తీర్చుకుంటున్నారని, దీనికోసం ప్రభుత్వం రోజుకు రూ.54 లక్షలకు పైగా ఖర్చు చేస్తోందని సీఎం తెలిపారు. నాణ్యమైన భోజనం అందించడంలో అక్షయపాత్ర ఫౌండేషన్ సేవలను ఆయన అభినందించారు. కొత్తగా ప్రారంభించిన క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43 కోట్లు, వాటి నిర్వహణకు ఏడాదికి అదనంగా రూ.58 కోట్లు ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. "గత పాలకులు అన్న క్యాంటీన్లను మూసివేసి పేదల పొట్టగొట్టారు. వారికి విధ్వంసం, హింస, కూల్చడం మాత్రమే తెలుసు. అందుకే ఆ పార్టీ పేరును 'గొడ్డలి పార్టీ'గా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హతను వైసీపీ కోల్పోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో నక్సలిజం అంతమైంది

**మొదటిపేజీ తరువాయి** – ప్రభావిత జిల్లా ఏదీ లేదని కేంద్ర హోం శాఖ రాష్ట్రాలకు అధికారికంగా సమాచారం పంపింది. ఈ మేరకు తొమ్మిది రాష్ట్రాలకు లేఖలు రాసిన కేంద్రం, మార్చి 31 నాటికి దేశం నక్సల్ నుంచి విముక్తి పొందిందని పేర్కొంది. గతంలో నక్సల్ ప్రభావిత ప్రాంతాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపుర్, ఝార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాల్లో కూడా ఇప్పుడు హింస నియంత్రణలోకి వచ్చిందని కేంద్రం తెలిపింది. నక్సలిజం పూర్తిగా అంతమైనా, తిరిగి అది పుట్టకుండా ఉండేందుకు కేంద్రం జిల్లాలను రెండు కేటగిరీలుగా వర్గీకరించింది. ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలతో పాటు మొత్తం 37 లెగసీ అండ్ థ్రస్ట్ జిల్లాలుగా ప్రకటించింది. అక్కడ నక్సలిజం అంతమైనప్పటికీ భద్రతను పటిష్ఠం చేయడానికి అభివృద్ధిని కొనసాగించడానికి ప్రత్యేకంగా పర్యవేక్షణ కొనసాగించనున్నారు. ఝార్ఖండ్‌లోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లా ఒక్కదాన్ని మాత్రమే డిస్ట్రిక్ట్ ఆఫ్ కన్సర్న్ కేటగిరీలో ఉంచారు. ఇక్కడ నక్సల్స్ వ్యవస్థ చిన్నాభిన్నమైనా, సమీప భవిష్యత్తులో నిరంతర భద్రత అవసరమని పేర్కొన్నారు.

**'నక్సలిజం నిర్మూలన ఒక పెద్ద విజయం'**

అధికారిక గణాంకాల ప్రకారం, నక్సల్ హింసలో ఇప్పటివరకు 17 వేలకుపైగా మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో పౌరులు, భద్రతా సిబ్బంది ఉన్నారు. ఈ నేపథ్యంలో నక్సలిజం నిర్మూలనను ఒక పెద్ద విజయంగా కేంద్రం అభివర్ణిస్తోంది. మరోవైపు, దశాబ్దాలుగా వేళ్లూనుకున్న నక్సలిజం నుంచి దేశానికి విముక్తి కల్పించామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్?సభలో పేర్కొన్నారు. సాయుధ తీవ్రవాద ఉద్యమానికి మూలమైన మావోయిస్టు కేంద్ర కమిటీ నిర్మాణాన్ని దాదాపు విచ్ఛిన్నం చేశామన్నారు. 'వామపక్ష తీవ్రవాదం నుంచి దేశం విముక్తికి చర్యలు' అనే అంశంపై ఆయన లోక్‌సభలో షా ప్రసంగించారు. అలాగే, మావోయిస్టుల పొలిట్‌బ్యూరో, కేంద్ర వ్యవస్థను దాదాపు తుడిచిపెట్టేశామని, దీంతో నక్సల్స్ ముప్పు నుంచి దేశం విముక్తి పొందిందని షా ఇదివరకే ప్రకటించారు. మావోయిస్టులకు ఒకప్పుడు కంచుకోటగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో నక్సలిజం దాదాపు అంతమైందన్నారు. అదేవిధంగా సమాజంలో అన్యాయాలకు పరిష్కార మార్గాలు రాజ్యాంగంలో ఉన్నాయని, ఆయుధాలు చేపట్టడం సరైన మార్గం కాదని షా చెప్పుకొచ్చారు. హింస ద్వారా కాకుండా చర్చల ద్వారా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని షా పేర్కొన్నారు. ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిసిన వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రయోజనాలను అందిస్తామన్నారు. పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అయితే, ఆయుధాలు పట్టుకుంటే మాత్రం మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. నక్సలిజాన్ని సమర్థించే వారు ఈ విషయాన్ని తెలుసుకోవాలని షా అన్నారు. అలాగే ఎన్?డీఏ వచ్చాకే గిరిజనుల జీవితాల్లో మార్పులు వచ్చాయని తెలిపారు. నక్సలిజాన్ని దెబ్బతీసిన ఘనత ప్రధానంగా కేంద్ర, రాష్ట్ర బలగాలకే దక్కుతుందని పేర్కొన్నారు. నక్సలిజాన్ని దేశం నుంచి పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశంతో మావోయిస్టులపై కేంద్రం కొన్నేళ్లుగా ఉక్కుపాదం మోపుతోంది. ఈ నేపథ్యంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను తీవ్రతరం చేసింది. ఆపరేషన్ కగార్ పేరుతో చాలా మంది నక్సలైట్లను మట్టుబెట్టింది.

కర్రె గుట్ట వంటి పలు ప్రాంతాల్లో నిరంతర కూంబింగ్?తో ఆపరేషన్? చేపట్టింది. పోలీసులు కథనాల ప్రకారం, గతేడాది జనవరి నుంచి ఛత్తీస్‌గఢ్‌లో ఆయా ఎన్‌కౌంటర్‌లలో నంబాల కేశవరావు వంటి అగ్ర నేతలతో సహా 500 మందికిపైగా మావోయిస్టులు హతమయ్యారు. అదే విధంగా, రాష్ట్రంలో దాదాపు 1,900 మంది నక్సలైట్లు అరెస్టయ్యారు. మరో 2,500 మందికి పైగా లొంగిపోయారు.

# డీలిమిటేషన్ పై తన వైఖరి వెల్లడించిన విజయ్

**మొదటిపేజీ తరువాయి** – సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న రాజ్యాంగ సవరణ బిల్లుపై తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ స్పందించారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేసిన తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. గురువారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో లోక్‌సభ స్థానాలను 543 నుంచి 850కి పెంచేందుకు ఉద్దేశించిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026ను కేంద్రం చర్చకు తీసుకురావచ్చని విజయ్ పేర్కొన్నారు. పార్లమెంటులో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును స్వాగతిస్తున్నామని, అయితే దానికంటే ముందు డీలిమిటేషన్ బిల్లుకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. విజయ్ తన ప్రకటనలో వివరిస్తూ.. "జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లను పునర్విభజిస్తే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పార్లమెంటులో గణనీయంగా తగ్గిపోతుంది. దీనికి విరుద్ధంగా, అధిక జనాభా కలిగిన ఉత్తరాది రాష్ట్రాల ప్రాబల్యం పెరుగుతుంది. ఇది సమాఖ్య స్ఫూర్తికి విఘాతం కలిగిస్తుంది. దీనివల్ల పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల గొంతు బలహీనపడి, భాష, సంస్కృతి, రాష్ట్రాల హక్కులకు సంబంధించిన అంశాలపై తగినంత శ్రద్ధ లభించకపోవచ్చు" అని ఆందోళన వ్యక్తం చేశారు. తమిళనాడు ప్రజల ఆకాంక్షలు, సమస్యలు పార్లమెంటులో సరిగ్గా వినిపించని దుస్థితి ఏర్పడుతుందని, ఇది వివక్షాపూరిత చర్యేనని ఆయన అభివర్ణించారు. ఈ సవరణ కేవలం రాజకీయ ప్రాతినిధ్యానికే కాకుండా, కేంద్ర నిధుల కేటాయింపులపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని విజయ్ హెచ్చరించారు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్‌లో తమ రాష్ట్రానికి సరైన ప్రాజెక్టులు, నిధులు కేటాయించడం లేదని తమిళనాడు ప్రభుత్వం ఆరోపిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఇలాంటి పరిస్థితుల్లో జనాభా ఆధారంగా సీట్లను, నిధులను పంపిణీ చేస్తే దక్షిణాది రాష్ట్రాలు మరింత ఆర్థికంగా నష్టపోతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను పాటించిన రాష్ట్రాలను శిక్షించి, పాటించని రాష్ట్రాలకు బహుమతులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం తన ప్రతిపాదనను పునఃపరిశీలించి, ఈ సవరణ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని విజయ్ డిమాండ్ చేశారు.

## మారనున్న లోక్?సభ నియోజకవర్గాల రాజకీయ ముఖచిత్రం

**మొదటిపేజీ తరువాయి** – పరిధిలోకి వస్తుంది అనే విషయం పునర్విభజన తర్వాతే తేలుస్తుంది. దేశంలోనే అగ్రస్థానం : ప్రస్తుతమున్న హైదరాబాద్?, మల్కాజిగిరి, సికింద్రాబాద్?, భువనగిరి నియోజకవర్గాల పరిధిలో జనాభా అధికంగా ఉన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని వీటిని విభజించి కొత్తగా 3 లేదా 4 ఏర్పాటుచేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. మల్కాజిగిరి లోక్?సభ స్థానం 2024 ఎన్నికల సమయంలో 37.79 లక్షల మంది ఓటర్లను కలిగి ఉంది. ఇది దేశంలోనే అగ్రస్థానంలో ఉండటం గమనార్హం. ఉమ్మడి నిజామాబాద్?, ఆదిలాబాద్?, కరీంనగర్? జిల్లాలు వేరుచేసి కొత్తగా మరో రెండు స్థానాలు రానున్నాయి. ఉమ్మడి మెదక్?లో ప్రస్తుతం జహీరాబాద్, మెదక్?? ఉండగా కొత్తగా మరొక స్థానం ఏర్పాటు కానుంది. మహబూబ్?నగర్?, నాగర్?కర్నూల్?ను విభజించి అదనంగా మరొక స్థానం రానుంది.వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాలను విభవించి ఒకటి లేదా రెండు ఏర్పటు చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మహిళలకు తొమ్మిది ఇవ్వాల్సిందే : ప్రస్తుతం మన రాష్ట్రం నుంచి లోక్?సభలో ఇద్దరు మహిళా 2011 జనాభా లెక్కల ప్రకారం పరిశీలిస్తే నిజామాబాద్?, ఖమ్మం, కరీంనగర్?, ఆదిలాబాద్? ఉమ్మడి జిల్లాల్లో మహిళలు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. 2029 లోక్?సభ ఎన్నికల నిర్వహించే సమయానికి 2026-27 జనాభా లెక్కలు అందుబాటులోకి రానున్నాయి. మహిళా నేతలకు రాజకీయంగా ప్రాధాన్యం : నూతన జనగణన ఆధారంగానే వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మహిళలకు సీట్లను రిజర్వు చేయనున్నట్లు తెలుస్తోంది. దీనిప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుంచి మహిళా ఎంపీలు లోక్?సభకు వెళ్లే సూచనలున్నాయి. రాష్ట్రం యూనిట్?గా తీసుకుని మహిళలకు లోక్?సభ నియోజకవర్గాలను రిజర్వు చేయనున్నారని అధికారవర్గాలు అంటున్నాయి. సాధారణంగా పార్లమెంట్? ఎన్నికల్లో ప్రధాన పార్టీలు మహిళలకు పెద్దగా టికెట్లు ఇవ్వడం లేదు. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ముగ్గురికి, బీజేపీ, బీఆర్?ఎస్?లు? ఒక్కొక్కరికి మాత్రమే సీటును కేటాయించాయి. 2029 ఎన్నికల్లో కచ్చితంగా ప్రతి పార్టీ వారికి 9 టికెట్లు ఇవ్వాల్సిందే. ఈ నేపథ్యంలో ఇప్పటి నుంచే మహిళా నేతలకు రాజకీయంగా ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుందని సీనియర్? నేతలు చెబుతున్నారు. 2024 ఎన్నికల్లో అన్ని లోక్?సభ స్థానాలకు కలిపి 12,459 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా వారిలో 8,360 మంది చివరికి బరిలో నిలిచారు. వీరిలో మహిళలు 800 (9.6%) మంది మాత్రమే ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతానికి వారి వాటా పెరగనుంది. దేశవ్యాప్తంగా 47.63 కోట్ల మంది మహిళా ఓటర్లున్నారు.

# సీఎం రేవంత్‌పై జీవన్ రెడ్డి సెన్సేషనల్ కామెంట్స్..

వదులుకున్నాట్లు చెప్పారు. తాను బీఆర్ఎస్ పార్టీతో కలసి పనిచేయడం ప్రజల ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్ దోషి ల చూపే ప్రయత్నం చేశారన్నారు. పదవులు కావాలి అనుకుంటే నేను నీ దగ్గర పడిగాపులు కాసేవాన్నని సీఎం రేవంత్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. మాజీ సీఎం కేసీఆర్ నా వయసును గౌరవిస్తాడని, తనను అన్న అని పిలుస్తాడన్నారు. కేసీఆర్ కు ప్రజలంటే గౌరవం, నీలాగా కాదు రేవంత్ అంటూ చురకలు పెట్టారు. గతంలో కేసీఆర్ పై విధానపరమైన విమర్శ చేశాను గానీ వ్యక్తిగతంగా ఏనాడు విమర్శించలేదన్నారు. పార్టీ సూచన తో ప్రభుత్వం నడువాలి కానీ ప్రభుత్వ సూచన తో పార్టీ నడుస్తుందా అంటూ ప్రశ్నించారు. ముఖ్య మంత్రి పదవి తప్ప అన్ని పదవులు చూశానని అన్నారు. మరోవైపు జీవన్ రెడ్డి బీఆర్ఎస్ లోకి చేరుతుండటంతో క్యాడర్ లో ఫుల్ జోష్ కన్పిస్తుంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో మరోసారి పాగా వేయొచ్చని బీఆర్ఎస్ భావిస్తుంది. ఏప్రిల్ 20 జగిత్యాల బహిరంగ సభలో కేసీఆర్ ఏం మాట్లాడతారు.. ఆ తర్వాత ఎలాంటి పరిణామాలు ఉంటాయనేదానిపై తెలంగాణ రాజకీయాల్లో హాట్ హాట్ చర్చలు జరుగుతున్నాయి.

# ఇరాన్‌కు ఇక ఆయుధాలు పంపబోమని చైనా చెప్పింది: ట్రంప్

**మొదటిపేజీ తరువాయి** – ఒక పోస్ట్ చేశారు. "ఇకపై హర్మ్యూజ్ ను మూసి ఉంచడం జరగదు. హర్మ్యూజ్ జలసంధిని నేను శాశ్వతంగా తెరుస్తుండటం చైనాకు చాలా సంతోషాన్నిచ్చింది. అమెరికాతో పాటు ప్రపంచం కోసం నేను ఈ పని చేస్తున్నాను. వారు ఇరాన్‌కు ఆయుధాలు పంపబోమని అంగీకరించారు" అని ఆయన రాసుకొచ్చారు. ప్రపంచ ఇంధన సరఫరాలో హోర్ముజ్ జలసంధి చాలా కీలకమైనది. ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. మరోవైపు, చైనా ఇరాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తోందంటూ గతంలో వార్తలు వచ్చిన నేపథ్యంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో తనకున్న సంబంధాల గురించి కూడా ట్రంప్ ప్రస్తావించారు. "నేను చైనా వెళితే అధ్యక్షుడు షీ జిన్ పింగ్ నన్ను గట్టిగా ఆలింగనం చేసుకుంటారు. మేమిద్దరం కలిసి తెలివిగా పనిచేస్తున్నాం. ఇది యుద్ధం కన్నా మంచిది కదా?" అని వ్యాఖ్యానించారు. అయితే, అవసరమైతే యుద్ధానికి కూడా అమెరికా సిద్ధమేనని హెచ్చరించారు. కాగా, అమెరికాతో ఇరాన్ చర్చలకు పాకిస్థాన్ మధ్యవర్తిత్వం నెరుపుతున్నప్పటికీ, ఇరాన్ ను చర్చల వరకు తీసుకురావడం వెనుక చైనా హస్తం ఉందని ఇప్పటికే పలు కథనాలు వచ్చాయి. తెరవెనుక చైనా మంత్రాంగం నడుపుతోందని భావిస్తున్నారు. ఈ క్రమంలో, ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# దొంగల్లా ఎత్తుకెళ్లడం దేనికి?

**మొదటిపేజీ తరువాయి** – పూడి శ్రీహరి అరెస్టుపై పేర్ని నాని నిప్పులు ఇంతలా దిగజార్చడం శోచనీయమని మండిపడ్డారు. పూడి శ్రీహరి ఏమైనా నేరాలు చేశారా? అని ప్రశ్నించిన నాని, చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలనుకుంటే బహిరంగంగా అరెస్ట్ చేయాలి కానీ, దొంగతనంగా ఎత్తుకెళ్లడం ఏంటని నిలదీశారు. విలేకరి స్థాయి నుంచి ఎదిగిన వ్యక్తిని ఉగ్రవాదిలా చిత్రీకరిస్తూ కంప్యూటర్లు, ఫోన్లు సీజ్ చేయడం దారుణమన్నారు. జగన్ చుట్టూ ఉన్నవారిని భయపెట్టాలనే కుట్రతోనే 20 నెలలుగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో, జగన్ వెంట జెండా మోసేవారిని ఆపలేరని స్పష్టం చేశారు. "శ్రీహరిని 15 రోజులు జైల్లో పెట్టగలరు, అంతకంటే ఏం చేయగలరు? జైలు నుంచి వచ్చాక ఆయన మళ్ళీ జగన్ కోసమే పనిచేస్తారు" అని అన్నారు. లోకేశ్ మాటలు విని పోలీసు వ్యవస్థను పతనావస్థకు తీసుకెళుతున్నారని, దీని పర్యవసానాలను చంద్రబాబు అనుభవించక తప్పదని హెచ్చరించారు. రాజకీయ కక్షల కోసం పోలీసులను వాడుకున్న ఏ ప్రభుత్వం కూడా బతికి బట్టకట్టలేదని గుర్తు చేశారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తున్నందుకే అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని, ప్రజలు ఇప్పటికే చంద్రబాబుకు మంగళహారతి పాడేందుకు సిద్ధంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా తప్పుడు కేసులు పెట్టడం మానుకోవాలని, అధికార దుర్వినియోగానికి పాల్పడవద్దని చంద్రబాబు, లోకేశ్ లకు హితవు పలికారు. పోలీసులు కూడా అతిగా వ్యవహరించి భవిష్యత్తులో ఇబ్బందులు కొనితెచ్చుకోవద్దని సూచించారు.

# సత్యసాయి జిల్లా పేలుడు ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

**మొదటిపేజీ తరువాయి** – వ్యక్తం చేశారు. జిలెటిన్ స్టిక్స్, గ్యాస్ సిలిండర్లు పేలిన ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం మనసుని కలచివేసిందని అన్నారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన జగన్... గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉండటం ఆందోళన కలిగిస్తోందని, పేలుడు ధాటికి ఇళ్లు కూడా ధ్వంసమవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే పేలుడు పదార్థాల నిల్వపై ప్రభుత్వం కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని, నిబంధనలు అతిక్రమించిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడి, తగిన ఆర్థిక సహాయం అందించాలని సూచించారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని పార్టీ శ్రేణులకు, అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# భారతీయ అత్తింటి వారిపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రశంసలు

**మొదటిపేజీ తరువాయి** – జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... అమెరికాను సుసంపన్నం చేయడంలో వలసదారులు పోషిస్తున్న పాత్రను కొనియాడారు. ముఖ్యంగా భారత్ నుండి వచ్చి ఇక్కడి పౌరసత్వం పొందిన తన మామగారు, అమెరికా ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యతనిచ్చారని, ఆయనను చూసి తాను గర్విస్తున్నానని పేర్కొన్నారు. వలసదారులు ఈ దేశానికి చేస్తున్న సేవలను ప్రశంసిస్తూనే, ఇమిగ్రేషన్ ప్రోగ్రామ్స్‌పై కఠినమైన నియంత్రణ ఉండాలనే అభిప్రాయాన్ని ఆయన సమర్థించారు. ఈ సందర్భంగా హెచ్-1బీ వీసా వ్యవస్థలో జరుగుతున్న మోసాల గురించి వాన్స్ ప్రస్తావించారు. గ్రీన్‌కార్డుల కోసం భారత సంతతి వ్యక్తులు ఎదురుచూస్తున్న సుదీర్ఘ నిరీక్షణపై స్పందిస్తూ... అమెరికా పౌరసత్వం అంటే దేశ ప్రయోజనాలకు కట్టుబడి ఉండటమేనని స్పష్టం చేశారు. జేడీ వాన్స్ భార్య ఉషా చిలుకూరి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాకు చెందిన తెలుగు కుటుంబానికి చెందినవారన్న సంగతి తెలిసిందే. ఆమె తల్లిదండ్రులు 1980ల్లోనే అమెరికాకు వలస వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. మరోవైపు, ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల పరిష్కారంపై కూడా వాన్స్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా ఉన్న అపనమ్మకం రాత్రికి రాత్రే తొలగిపోదని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, ఇరాన్ ప్రతినిధులు ఒప్పందం కోసం ఆసక్తి చూపుతున్నారని వెల్లడించారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా మరోసారి శాంతి చర్చలు జరగనున్నాయని ట్రంప్ చెప్పిన నేపథ్యంలో, ఈ నెల 21న ముగియనున్న కాల్పుల విరమణ గడువులోపు ఒక శాశ్వత పరిష్కారం లభిస్తుందని అమెరికా ప్రభుత్వం భావిస్తోంది.

# మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులపై కేసీఆర్ నిర్ణయం ఇదీ

**మొదటిపేజీ తరువాయి** – మధ్య చర్చ జరిగింది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ నుంచి సంపూర్ణ మద్దతు ఉంటుందని, కానీ నియోజకవర్గాల పునర్విభజన బిల్లు విషయానికి వస్తే మాత్రం దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదని అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు తెలుపుతుందని కేసీఆర్ ప్రకటించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే అసెంబ్లీలో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం తీర్మానం చేశామని గుర్తు చేశారు. ఈ బిల్లుకు రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు పలుకుతారని తెలిపారు. అదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా బిల్లు ఉంటే అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు 24 శాతం సీట్లు ఉన్నాయని గుర్తు చేశారు. పునర్విభజన తర్వాత ఈ శాతం ఏమాత్రం తగ్గకూడదని సూచించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరిగితే జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. బిల్లులోని ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత నియోజకవర్గాల పునర్విభజన బిల్లుపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ తెలిపారు. అంతవరకు మనం తొందరపడకూడదని పార్టీ నాయకులకు సూచించారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న బహిరంగ సభ, ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.ం

# అదే జరిగితే కేసీఆర్ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తారు

**మొదటిపేజీ తరువాయి** – ఉద్యమాన్ని నడిపిస్తారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. డీలిమిటేషన్ బిల్లు పేరుతో మనకు అన్యాయం జరిగితే కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమం మొదలవుతుందని హెచ్చరించారు. పార్లమెంటులో ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల వాటా 24 శాతంగా ఉందని, డీలిమిటేషన్ తర్వాత ఇది అలాగే ఉండాలని అన్నారు. బీజేపీ పార్టీ తెలంగాణకు ఎప్పుడూ మంచి చేయదని విమర్శించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, పార్లమెంటు సీట్లను 50 శాతం పెంచుతామని కిషన్ రెడ్డి చెబుతున్నారని, కానీ డీలిమిటేషన్ బిల్లులో ఆ అంశమే లేదని అన్నారు. కిషన్ రెడ్డి చెప్పిన ప్రకారం అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 179కి, 17 లోక్ సభ స్థానాలకు 26 పెరుగుతాయని చెప్పారని తెలిపారు. కానీ బిల్లులో ఈ పెరుగుదల లేదని అన్నారు. బీజేపీ ఎప్పుడూ తెలంగాణకు మిత్రుడు కాదని విమర్శించారు. 2014 ఏపీ పునర్విభజన బిల్లులోనే సీట్ల పెంపు హామీ ఉందని గుర్తు చేశారు. కానీ ఇప్పటి వరకు ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు బీఆర్ఎస్ అనుకూలమేనని, కానీ డీలిమిటేషన్ బిల్లులో మాత్రం తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు.

# ఇరాన్-అమెరికా ఉద్రిక్తతలు తగ్గుముఖం

**మొదటిపేజీ తరువాయి** – భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు మార్కెట్లో కొనుగోళ్ల జోరు కనిపించింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 1,264 పాయింట్లు లాభపడి 78,111.24 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 388.65 పాయింట్లు పెరిగి 24,231.30 వద్ద ముగిసింది. ట్రంప్ తాజా వ్యాఖ్యలతో ఇన్వెస్టర్ల సంపద రూ.10 లక్షల కోట్ల మేర పెరిగింది. ఈ ర్యాలీ కేవలం హెవీవెయిట్ షేర్లకే పరిమితం కాలేదు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా ప్రధాన సూచీలను మించి రాణించాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 2.20 శాతం, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 2.35 శాతం మేర లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, నిర్మాణ రంగ షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. ఐటీ, మీడియా రంగాల్లోనూ కొనుగోళ్ల ఆసక్తి కనిపించింది. అయితే, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సూచీ మాత్రం వెనుకబడింది. సాంకేతిక విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి 24,300-24,400 స్థాయిలు కీలక నిరోధక జోన్‌గా ఉన్నాయి. ఈ స్థాయిని నిఫ్టీ బలంగా దాటితే 24,800-25,000 వైపు ర్యాలీ కొనసాగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. కిందకు వస్తే, 24,000 వద్ద తక్షణ మద్దతు ఉండగా, 23,900-23,800 మధ్య బలమైన మద్దతు లభించవచ్చని తెలిపారు. మరోవైపు, అంతర్జాతీయ సానుకూల పరిణామాలతో రూపాయి

# తెలుగుదేశం పార్టీ తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంద్యాల ఎం.పీ డాక్టర్,బైరెడ్డి.శబరి...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీకి తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరిని టీ.డీ.పీ ప్రకటించడం,పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణకు ముందు ఒక పెద్ద సందేశం ఇచ్చినట్లయింది.తెలుగుదేశం పార్టీలో భారీ మార్పులో భాగంగా,టీ.డీ.పీ తన తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంద్యాల ఎం.పి డాక్టర్,బైరెడ్డి.శబరిని అధికారికంగా ప్రకటించారు.మంత్రి నారా లోకేష్ టీమ్ లోకి నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి.తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గా రాష్ట్ర మంత్రి,నారా లోకేష్ ను ప్రకటించి,నారా లోకేష్ టీం లోకి తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరిని నియమించడం ప్రత్యేకం.నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టీ.డీ.పీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి.శబరిని టీ.డీ.పీ జాతీయ ప్రధాన కార్య దర్శిగా నియమిస్తూ టీ.డీ.పీ అధిష్టానం బుధవారం నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు టీ.డీ.పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు.నంద్యాల ఎం.పీ డాక్టర్ బైరెడ్డి.శబరి కి కీలక పదవి వరించడంతో నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో డాక్టర్ బైరెడ్డి.శబరి అనుచరులు,అభిమానులు,శ్రేయోభిలాషులు,టీ.డీ.పీ నాయకులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన కార్యదర్శిని ప్రకటించింది.ఎం.పీ రామ్ మోహన్ నాయుడు,కిలారు.రాజేష్‌లతో పాటు డాక్టర్ బైరెడ్డి.శబరిని జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు.

# ఇంటర్ ఫలితాల్లో ఒమ్మంగి ఎస్ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాల హవా

విద్యార్థినీలను అభినందించిన చైర్మన్ సుంకర వీరబాబు



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ ఏప్రిల్ 15 ):** ఒమ్మంగి ప్రాంతంలోని ఎస్ఎస్ఎస్ఎన్ జూనియర్ కళాశాల ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మరోసారి తన సత్తా చాటింది.తక్కువ ఫీజులతో అత్యుత్తమ బోధన అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్న ఈ కళాశాల,మెరుగైన ఫలితాలతో ప్రత్యేక గుర్తింపు పొందింది.సీనియర్ ఇంటర్ (ఎంపీసీ) విభాగంలో కర్నీడి మౌనిక 978/1000 మార్కులు సాధించి కళాశాల ప్రతిష్ఠను పెంచగా,దాడిశెట్టి చంద్రకళ 974/1000 మార్కులతో ప్రతిభ చాటింది.జూనియర్ బైపీసీ విభాగంలో పల్లాటి లాస్య మనస్విని 445/455 మార్కులు సాధించి మెరిసింది.అలాగే జూనియర్ ఎంపీసీ విభాగంలో పెట్టిం శివ సాహితి,తేజోమూర్తుల ఉమా గాయత్రి ఇద్దరూ 440/470 మార్కులు సాధించి విశిష్ట ఫలితాలు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీలను కళాశాల చైర్మన్ సుంకర వీరబాబు, ప్రిన్సిపాల్ రామిశెట్టి బులిరమణ అభినందించారు.విద్యార్థుల కృషి,అధ్యాపకుల అంకితభావం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.స్థానికులు,తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# ఇంటర్ ఫలితాల్లో ప్రత్తిపాడు అఖిల్ జూనియర్ కాలేజీ ప్రభంజనం

విద్యార్థినీలను అభినందించిన చైర్మన్ ఇనకోటి గంగాధర్



**ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ ఏప్రిల్ 15):** ప్రత్తిపాడు అఖిల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు.సీనియర్ ఇంటర్ (ఎంపీసీ) విభాగంలో బొల్లు మణిశ్రీ 987 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది.జూనియర్ ఇంటర్‌లో మంచెం సత్యశ్రీ 464/470 మార్కులు సాధించగా,పులి సువర్ణ గాయత్రి 462/470 మార్కులు సాధించి ప్రతిభను చాటారు.అలాగే బైపీసీ విభాగంలో భీశెట్టి నవ్యరత్న 446/450 మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించింది.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఇనకోటి గంగాధర్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కృషి,అధ్యాపకుల మార్గదర్శకత, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.ఆహ్లాదకరమైన విద్యా వాతావరణంలో సమర్థవంతమైన బోధనతో పాటు అధ్యాపకుల ప్రత్యేక శిక్షణతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని చైర్మన్ ఇనకోటి గంగాధర్ అన్నారు.

# అంబేడ్కర్ గారికి ఘన నివాళులు

అంబేడ్కర్ గారి జయంతి ఉత్సవాలు సందర్భంగా పరివర్తన స్థలం లో ఉన్న




అంబేడ్కర్ గారి విగ్రహానికి జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ టి వి ఎస్ రంగారావు మాట్లాడుతూ, డా. బి. ఆర్. అంబేడ్కర్ గారు దేశానికి రాజ్యాంగాన్ని అందించడంతో పాటు సమానత్వం, సామాజిక న్యాయం, మానవ హక్కులు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. డా. అంబేడ్కర్ గారి ఆశయాలు, సిద్ధాంతాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన దారిలో నడుస్తూ రాజ్యాంగ విలువలను కాపాడాలని అన్నారు ఉపాధ్యాయులు ఎం.కె కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూభారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ "బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక అని . ఆయన అందించిన రాజ్యాంగ స్ఫూర్తితోనే నేడు సామాజిక న్యాయం సాధ్యమవుతోంది. వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయం." బాబాసాహెబ్ ఆశయాలను స్మరించుకున్నారు. అందరూ ఆయన ఆశయాలలో పయనించాలని అన్నారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో దాడి బాబురావు, డి పద్మావతి, చిన్న,వరప్రసాద్, బాషారుద్దీన్ బంగారయ్య, ఎం విజయలక్ష్మి, నాగమణి జి కనకదుర్గ, వాణి, చిన్న పాప, గంగ భవాని, సత్యఉమాలక్ష్మి, స్వరూప తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటిన అడపా హారిక దుర్గా లక్ష్మి

ఫోన్లో శుభాకాంక్షలు తెలిసిన వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు



ప్రత్తిపాడు,(అఖండభూమి న్యూస్ ఏప్రిల్ 16 ): బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రత్తిపాడు నియోజకవర్గం, శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి అడపా సోమేశ్ తనయ హారిక దుర్గా లక్ష్మి అద్భుత ప్రతిభ కనబరిచారు.జూనియర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించి ఉత్తమ ఫలితంతో అందరి దృష్టిని ఆకర్షించారు.హారిక దుర్గా లక్ష్మి ప్రస్తుతం కాకినాడలోని శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలోని ఐపీఎల్ క్యాంపస్‌లో ఇంటర్ ఎంపీసీ చదువుతోంది.క్రమశిక్షణ,పట్టుదలతో చదివి ఈ స్థాయి మార్కులు సాధించడం పట్ల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థిని తండ్రి అడపా సోమేశ్‌తో పాటు కుటుంబ సభ్యులను పలువురు ప్రముఖులు అభినందించారు.ఈ సందర్భంగా ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు ఫోన్ ద్వారా హారిక దుర్గా లక్ష్మిని ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఆమె భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో కూడా కష్టపడి చదివి మంచి మార్కులు సాధించడానికి కృషి చేస్తానని హారిక దుర్గా లక్ష్మి చెప్పారు.

# కే.జీ.బీ.వీ విద్యార్థుల ప్రభంజనం

ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్వాణి

**పుల్లల చెరువు ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు కేజీబీవీ కస్తూర్బా బాలికల జూనియర్ కాలేజీ విద్యార్థుల ఇంటర్మీడియట్ ఫలితాలు బుధవారం విడుదలైన సందర్భంగా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు.సీనియర్ ఇంటర్ (బైపిసి) మొదటి స్థానం విభాగంలో1000 మార్కులకి ఎం .సుజాత 979 మార్కులు సాధించగా. రెండవ స్థానంలో ఎస్ .అమూల్య 958/1000 మార్పులు సాధించగా, మూడవ స్థానం బి వెంకటమ్మ 931/1000మార్కులు సాధించగా, నాలుగోవ స్థానంలో బి .స్వర్ణ రేఖ 900/1000 మార్కులు సాధించి అత్యుత ప్రతిభను కనపరిచారు.. అలాగే జూనియర్ ఇంటర్‌లో (బైపిసి )మొదటి స్థానంలో 455మార్కులకు438 మార్కులుసాధించగా, రెండవ స్థానంలో ఎం బ్యూటీ రాణి 432/455 మార్కులు సాధించగా, మూడవ స్థానంలో ఎం. తేజస్విరీ భాయ్ 431/455 మార్కులు సాధించగా, నాలుగవ స్థానంలో కే సుందరమ్మ 427/455 సాధించి ప్రతిభను చాటారు.అలాగే అత్యుత్తమ ఫలితాలు సాధించింది.అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పుల్లలచెరువు కేజీబీవీ కస్తూర్బా బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లిల్లీ



ప్రకాష్ వాణి మాట్లాడుతూ విద్యార్థుల కృషి,అధ్యాపకుల మార్గదర్శకత, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.ఆహ్లాదకరమైన విద్యా వాతావరణంలో సమర్థవంతమైన బోధనతో పాటు అధ్యాపకుల ప్రత్యేక శిక్షణతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి అన్నారు.... ఈ సందర్భంగా సత్తా చాటిన విద్యార్థులు ప్రిన్సిపల్ లిల్లీ ప్రకాష్ వాణి క్రమశిక్షణతో ఉపాధ్యాయినీల సాధనతో తల్లిదండ్రుల ఆశీస్సులతో ఈ విజయాలు సాధించామని విద్యార్థులు ప్రిన్సిపాల్ లిల్లీ ప్రకాష్ వాణికి ఉపాధ్యాయునీలకి తల్లిదండ్రులకి కృతజ్ఞతలు తెలిపారు....


# శభాష్ నేను సైతంకుసిరెడ్డి శివప్రసాద్ మాజీ అయిన మమకారం తీరని మాజీ ఎంపీ దంపతులు గొట్టేటి మాధవి, కుసిరెడ్డి శివ ప్రసాద్

ఎర్ర గొండమ్మ జాతరకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు

భక్తులను కనువిందు చేసే గుర్రపు పందాలు, సాంస్కృతిక కార్యక్రమాలు





**కొయ్యూరు అల్లూరి జిల్లా ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** శ్రీశ్రీశ్రీ ఎర్ర కొండమ్మ తల్లి పై అభిమానమె అరకు మాజీ ఎంపీ జి మాధవి (భార్య) తోపాటు అత్తామామల సొంత గ్రామము పై మమకారమె తెలియదు కానీ ఎర్రగొండమ్మ జాతర మహోత్సవాలను అంగరంగ వైభవంగా జరిపించేందుకు నడుంబిగించిన నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుసిరెడ్డి శివప్రసాద్. కొయ్యూరు మండలం శరబన్నపాలెం నడింపాలెం గ్రామాల మధ్య వెలసిన గిరిజన ప్రాంత ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ ఎర్ర కొండమ్మ జాతర మహోత్సవాలు ఈనెల 23 నుండి 26 వరకు అమ్మవారి జాతర నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఆలయ కమిటీ నిర్ణయించడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ గొడ్డేటి మహేష్ తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 23న శక్తి వేషాలు, ఘటాల ఊరేగింపు, భజన మరియు కోలాట కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అలాగే ఈ నెల 24న ఈటీవీ శ్రీదేవి డ్రామా కంపెనీ వారిచే ఆర్జీవి ఈవెంట్స్ వైజాగ్ వారిచే డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమంలో మురళి బాబాయ్ తో పాటు జబర్దస్త్ నుండి తన్మయితో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అలాగే 25న క్రాంతి మాస్టర్ ఆధ్వర్యంలో డాన్స్ బేబీ డాన్స్ తో పాటు మణిపూర్ టీం సభ్యులతో స్పెషల్ యాక్ట్ నిర్వహిస్తున్నారు అనంతరం ఈనెల 26న మధ్యాహ్న ం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గుర్రపు పందాలు నిర్వహిస్తున్నట్లు నిర్వహణ తెలిపారు వీటికి విజేతల్లో గెలుపొందిన వారికి లక్ష రూపాయలు ప్రైజ్ మనీ ఉంటుందని తెలియజేశారు. ఈ నాలుగు రోజుల పాటు జరిగే అమ్మవారి జాతరకు నాలుగు పంచాయతీలు నుండి సేకరించే నిధులతో పాటు వివిధ ప్రాంతాల నుండి సహకరించే భక్తులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ నిర్ణయించినట్లు తెలియజేశారు. పండుగ నాలుగు రోజులపాటు ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కమిటీ నిర్వహి తెలిపారు

# తెలంగాణలో పునర్విభజనతో కొత్త స్థానాలు.. రిజర్వేషన్లు ఇవే - ఈ సీట్ల కుదింపు..!!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మారిపోనుంది. కేంద్రం మహిళా రిజర్వేషన్ బిల్లుతో పాటుగా డీ లిమిటేషన్ అమలుకు సిద్దమైంది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఈ బిల్లుల ఆమోదం దిశగా కసరత్తు చేస్తోంది. తెలంగాణ సీఎం రేవంత్ నియోజకవర్గాల పెంపును వ్యతిరేకిస్తున్నారు. కాగా, కేంద్రం ఇప్పటికే 2011 జనాభా లెక్కల ప్రకారం పునర్విభజనకు సిద్దమైంది. దీంతో.. కొత్తగా వచ్చే ఎంపీ స్థానాలు.. రిజర్వేషన్ల పైన దాదాపు స్పష్టత వచ్చింది. కేంద్రం 2029 ఎన్నికల నుంచే మహిళా రిజర్వేషన్లతో పాటుగా నియోజకవర్గాల పునర్విభజన అమలు చేసే విధంగా కేంద్రం కసరత్తు చేస్తోంది. 2029 లోనే ఈ కొత్త నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగేలా ప్లాన్ చేస్తున్నారు. కాగా.. మహిళా బిల్లుకు మద్దతు ఇస్తున్న సీఎం రేవంత్.. కాంగ్రెస్ పార్టీ డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తోంది. కేంద్రం ప్రతిపాదించిన డీలిమేటషన్ తో తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య 26కి చేరనుంది. కాగా.. 2011 జనాభా లెక్కల మేరకు నియోజకవర్గాల పెంపు జరగనుండటంతో.. కొత్త నియోజకవర్గాల పైన స్పష్టత వచ్చింది. ఈ లెక్క ప్రకారం రంగారెడ్డి ఉమ్మడి జిల్లా 52,96,741 జనాభాతో రాష్ట్రంలో మొదటిస్థానంలో.. ప్రస్తుతం మల్కాజిగిరి, చేవెళ్ల, భువనగిరి, సికింద్రాబాద్ లోక్సభ నియోజకవర్గాలు పరిధిలో విస్తరించి ఉంది. వీటి పరిధులన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. అదే విధంగా రాష్ట్రంలో హైదరాబాద్, మల్కాజ్ గిరి, సికింద్రాబాద్, భువనగిరి నియోజకవర్గాల పరిధిలో జనాభా అధికంగా ఉన్నారు. కాగా, దీనిని దృష్టిలో ఉంచుకుని వీటిని విభజించి కొత్తగా నాలుగు లోక్ సభ స్థానాలుగా పెంచే అవకాశం కనిపిస్తోంది. మల్కాజ్ గిరి దేశంలోనే అధికంగా ఓటర్లు ఉన్న నియోజకవర్గం కావటంతో ఇది రెండు స్థానాలుగా మారనుంది.

**డీలిమిటేషన్ తో మారనున్న రాజకీయ ముఖచిత్రం**

ఇక, ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలు వేరుచేసి కొత్తగా మరో రెండు స్థానాలు ఏర్పాటు కానున్నాయి. అదే విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో కొత్తగా మరొక స్థానం ఏర్పాటు కానుంది. ఇక, మహబూబ్ నగర్ - నాగర్ కర్నూలు ను విభజించి మరో స్థానం ఏర్పాటు చేసే విధం గా కసరత్తు జరుగుతోంది. వరంగల్- ఖమ్మం- నల్గొండ జిల్లాల పరిధిలో మరో రెండు స్థానాలు రానున్నాయి. ఇక.. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందనుండటంతో.. రాష్ట్రంలో మహిళల కు 2029 ఎన్నికల నుంచి 9 స్థానాలు కేటాయించనున్నారు. అదే విధంగా అసెంబ్లీ స్థానాల్లోనూ మహిళలకు 55 స్థానాలు ఇవ్వాల్సి ఉంటుంది. పార్లమెంట్ లో బిల్లు ఆమోదం తరువాత కేంద్రం డీ లిమిటేషన్ కమిటీ ఏర్పాటు చేయనుంది. అభిప్రాయ సేకరణ తరువాత.. కేంద్రానికి ఇచ్చే నివేదిక.. ప్రజాభిప్రాయం తీసుకున్న తరువాత ఈ కొత్త నియోజకవర్గాల పైన అధికారికంగా గెజిట్ విడుదల కానుంది. దీంతో.. ఈ డీలిమిటేషన్ పైన రాజకీయంగా ఆసక్తి నెలకొంది.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

కార్మిక వర్గానికి సింగరేణి గణి కార్మిక సంఘం (ఎస్జీకేఎస్)పిలుపు ......

రిజిస్టర్ (విప్లవ కార్మిక సంఘాల) ఐక్య సంఘటన ద్వారానే కార్మికుల సమస్యలు పరిష్కరించ గలుగుతాము.

-రిజిస్టర్ విప్లవ కార్మిక సంఘాల చరిత్రను కార్మిక వర్గం గమనిస్తూనే ఉంది.



**బెల్లంపల్లి ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి గని కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ...దేశంలో జరుగుతున్న ప్రైవేటీకరణ,కాంట్రాక్టీకరణ, నివారించడంలో జాతీయ కార్మిక సంఘాలు పూర్తిగా విఫలం అయ్యాయి ప్రైవేటీకరణ,కాంట్రాక్టీకరణ,సింగరేణిలో పెరిగిపోతున్న నేపథ్యంలో సింగరేణి పరిరక్షణ పట్ల వీరి¯కున్న చిత్తశుద్ధి ఏపాటిదో కార్మిక వర్గం అర్థం చేసుకోవచ్చు,రిజిస్టర్ కార్మిక సంఘాలు(విప్లవ) సమ్మెలు చేయిస్తే ఒప్పందాలు చేసుకున్న చరిత్ర ను జాతీయ సంఘాల నేతలు ముఖ్యంగా ఏఐటీయూసీ నేతలు మరిచినట్టు ఉన్నారు. సింగరేణి బొగ్గు బ్లాక్ ల వేలం పాటలను వ్యతిరేకిస్తూ చిన్న సంఘాల ఆందోళన కార్యక్రమాలు చేస్తుండగా సి అండ్ ఎండి పిలుపునందుకొని సింగరేణి భవన్ కు చేరిన ఈ నాయకులు సింగరేణి భవిష్యత్తు,కొత్త గనులు పాత గనుల మూత లాంటి విషయాలతో స్టేటస్ రిపోర్టు చేతిలో పెడితే బసవన్న తలలూపి వచ్చిన ఈ జాతీయ సంఘాల నేతలు,తెలంగాణ డిప్యూటీ సీఎం కి సింగరేణి బొగ్గు గనుల వేలం పాటలకు వ్యతిరేకం కాదు అని ప్రత్యుత్తరాలు నడిపించుకున్న మహానటులు ఏఐటీయూసీ తో పాటు మిగతా కార్మిక సంఘం నాయకులు ఈరోజు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై చేస్తున్న దాడిని ఎదుర్కోవడానికి బలమైన కార్మిక ఉద్యమం అవసరమై ఉన్నది.చిన్న పెద్ద అనే ఈ గోలకు పోకుండా మిలిటెంట్ కార్మిక వర్గ పోరాటాలను నిర్మించాల్సినటువంటి అవసరం ఉన్నది. ముఖ్యంగా ఎన్ని పాలకవర్గ పార్టీలతో ఓట్లు సీట్లు పంచుకున్న పొత్తులు పెట్టుకున్న దేశవ్యాప్తంగా వస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను విధానాలను మార్పులను ఏఐటియుసి తోపాటు జాతీయ సంఘాలు ఇవి కూడా అడ్డుకోలేకపోయాయి అనేది వాస్తవ సత్యం.రాష్ట్ర ప్రభుత్వం కూడా బేషరతుగా కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలం పాటలను రాష్ట్రంలో రద్దు చేయాలని,సింగరేణి ఎక్స్ప్లోరిషన్ చేసిన బొగ్గు నిక్షేపాలున్న అన్ని బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిస్తున్నది.మరి ముఖ్యంగా రిజిస్టర్ కార్మిక సంఘాలను విడదీసి ఐక్య సంఘటన కు ప్రత్యక్షంగా జాతీయ కార్మిక సంఘాలు విభజించి పాలించు అనే చందంగా దోహద పడుతున్నాయి, కాబట్టి ఇప్పటికైనా రిజిస్టర్ కార్మిక సంఘాలు వారు భ్రమలకు లోను కాకుండా ఐక్య సంఘటన కట్టి కార్మికుల సమస్యల,పరిష్కారం కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఆసన్నమైనది. కావున రిజిస్టర్ విప్లవ కార్మిక సంఘాలు ఒక తాటిపై ఉండి ఉద్యమాలు నిర్మించాలని కోరుకుంటున్నాము.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్జికేఎస్ సింగరేణి గణి కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్, బెల్లంపల్లి ఏరియా నాయకులు ఎన్నం శంకర్,జిల్లాల మోహన్ (ఏఐఎఫ్టీయూ)రాష్ట్ర నాయకులు ఎం.పోచమల్లు తదితరులు పాల్గొన్నారు...

## నిరాధార ఆరోపణలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు....





**ఆలేరు ఏప్రిల్ 15. (అఖండభూమి న్యూస్):** జిల్లా సమగ్ర అభివృద్ధితో పాటు ఆలేరు నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యపై సామాజిక మాధ్యమాలలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా చేస్తున్న దుష్ప్రచారాలపై విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ శ్రీనివాస్ నాయుడుకు, ఆలేరు పోలీస్ స్టేషన్లో ఎస్సై వినయ్ కి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు ఆలేరు నియోజకవర్గంలో జరగని అభివృద్ధి ప్రస్తుత రెండు నాలుగు సంవత్సరాల లో జరగడాన్ని జీర్ణించుకోలేని.బిఆర్ఎస్ నాయకులు బీర్ల ఐలయ్య పై అసత్య ఆరోపణలు చేయడం తగదని అన్నారు. ఇలాంటి అసత్యపు ఆరోపణలు మానుకొని, ఎమ్మెల్యే అయిలయ్యకు బేశరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, బైరాన్ నగర్ సర్పంచ్ కంపరాజు వెంకటేశ్వరరాజు, ఆలేరు మండల కాంగ్రెస్ నాయకులు కమిటీ నాగరాజు, వీరభద్రం రాజు, తదితరులు పాల్గొన్నారు.....

## అంగన్వాడీ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు







**ఆలేరు ఏప్రిల్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం నాడు పోషణ పక్వాడ తొమ్మిది నుండి 23 కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు పోషక ఆహారం ఎంతో అవసరమని అన్నారు. బిడ్డ యొక్క మెదడు అభివృద్ధి మొదటి వెయ్యి రోజులలో జరుగుతుందని ఆ బంగారు రోజులను గర్భవతి కాలంలో గర్భవతి తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలను తెలిపారు. ప్రతి గర్భిణి హాస్పటల్ లో కాకుండా సహజ ప్రసవం అయ్యేలా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రసవం అనంతరం ముర్రుపాలు బిడ్డకు పట్టించాలని అన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు బిడ్డకు పట్టించడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఆరు నెలలు నిండిన వెంటనే అనుబంధ పోషక ఆహారం అందించాలని చెప్పారు. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుందని అన్నారు. బిడ్డ బిడ్డకి ఎడం ఉంటుందని తెలిపారు. అంగన్వాడిలో అందిస్తున్న పోషక ఆహారాన్ని గర్భిణీలు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వానరాశి మరియమ్మ మార్కు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, తాసిల్దార్ ఆంజనేయులు, ఏపీఎం సత్యనారాయణ, సిడిపిఓ స్వరాజ్యం, అంగన్వాడి సూపర్వైజర్లు అండాలు, జ్యోతి, అంగన్వాడి ఉపాధ్యాయులు, ఆయాలు, సిబ్బంది, గర్భిణీ స్త్రీలు, తదితరులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ







**ఆలేరు ఏప్రిల్ 15. (అఖండభూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ నియోజకవర్గంలోని పీర్జాదిగూడలో పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ సమక్షంలో బుధవారం నాడు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డితో కలిసి బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్ పాల్గొన్నారు. అనంతరం ఇటీవల మరణించిన తెలంగాణ ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ వ్యాఖ్యాన శిక్షణ నిర్వాహకులు కర్నె అరవింద్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న క్యామ మల్లేశం అరవింద్ నివాసానికి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు, అనంతరం కుటుంబసభ్యులను, మాజీ ఎంఎల్సీ కర్నే ప్రభాకర్ ను ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డితో కలిసి పరామర్శించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి వ్యక్తిగత సహాయకులు శ్రీనివాస్ మాతృమూర్తి అచ్చిమ్మ దశదిన కర్మలో పాల్గొని, ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి



**యర్రగొండపాలెం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** బుధవారం రోజు ఉదయం వెలువడినటువంటి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీ గౌతమీ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ డంకా మోగించారు. ప్రథమ సంవత్సరం ఫలితాల నందు ఎంపీసీ గ్రూప్ 470 మార్కులకు గాను 459 మార్కుల తో దూదేకుల నాగూర్ బి, 452 మార్కులతో దాసరి రోజా ప్రియా, బైపీసీ గ్రూపు నందు 455 మార్కులకు గాను 443 మార్కులతో షేక్ కతీజ టౌన్ ద్వితీయ రాంక్, సీఈసీ గ్రూపు నందు 500 మార్పులకు కాను 468 మార్కులతో ఆవుల రంగ లక్ష్మి టౌన్ ద్వితీయ రాంక్ సాధించడం జరిగినది. ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల నందు ఎంపీసీ గ్రూపులో వెయ్యి మార్కుల గానం 972 మార్కులతో తానం నరేంద్ర అనే విద్యార్థి టౌన్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. బైపీసీ విభాగం నందు 942 మార్కులతో ఊయల నందిని, సీఈసీ గ్రూప్ నందు 923 మార్కులతో నాగేశ్వరి అనే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. తెలుగు సబ్జెక్టు నందు 100కి 100మార్కులు, కామర్స్ సబ్జెక్ట్ నందు 100 కి 100 మార్కులు ఫిజిక్స్ సబ్జెక్ట్ నందు 85 కి 85 మార్కులు కెమిస్ట్రీ సబ్జెక్ట్ నందు 85 కి 85 మార్కులు సాధించారు. మెరిట్ సాధించిన విద్యార్థులు అందరూ కూడా 10వ తరగతి పదవ తరగతిలో సాధారణ విద్యార్థులు గా ఉండి ఈరోజు ఇంటర్మీడియట్ విద్యలో మెరిట్ విద్యార్థులుగా ఉండడం చాలా గొప్ప విషయం. వీరిని శ్రీ గౌతమి విద్యా సంస్థల చైర్మన్ కనుమర్ల గుం డారెడ్డి , ప్రిన్సిపల్ గుంటక త్రిపురారెడ్డి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ రవిబాబు, తల్లిదండ్రులు అభినందించారు. మెరిట్ సాధించిన విద్యార్థులతో మిఠాయిలు పంచి అభినందించారు.

## త్వరలో ప్రెస్ క్లబ్ భవనం పనులు మొదలు పెడతా : ఈ.ఎల్.వి భాస్కర్...!



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు పట్టణం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు పట్టణ కేంద్రంలో గల ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులు త్వరలో చేపడుతమామని,ఈ.ఎల్.వి.ఫౌండేషన్ చైర్మన్ ఈ.ఎల్.వి భాస్కర్ అన్నారు,బుధవారం హైదరాబాద్ లోని అయన నివాసంలో కలిసిన ప్రెస్ క్లబ్ ప్రతినిధుల అభ్యర్థన మేరకు అయన స్పందిస్తూ తమ ఫౌండేషన్ నిధుల నుండి భవన నిర్మాణాన్ని ఖచ్చితంగా పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు,ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో చండూరు ప్రెస్ క్లబ్ ప్రధానకార్యదర్శి బొమ్మరబోయిన వెంకన్న,నల్ల స్వామి,కొత్త గంగాధర్,కురుపాటి శ్రవణ్,ఉప్పరబోయిన భగవంతం,సంగెపు మల్లిఖార్జున్,ఆడెపు శంకర్,కట్ట వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## కూతురును చంపిన కసాయి తండ్రి



**భువనగిరి ఏప్రిల్ 15. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని హనుమపురం గ్రామానికి చెందిన శ్రీరాములు అనే కసాయి తండ్రి తన రెండు సంవత్సరాల చిన్నారిని చంపినారని బంధువులు ఆరోపించారు. వివరాల్లోకి వెళితే హనుమపురం గ్రామానికి చెందిన నాగరాణి శ్రీరాములు పతులకు రెండు సంవత్సరాల చిన్నారి ఉంది. భార్య భర్తలు ఇద్దరూ మూగవారు. గత కొన్ని రోజులుగా వేరే మధ్య వివాదాలు తలెత్తుతున్నాయి. బుధవారం నాడు మనవరాలిని తీసుకువెళ్లడానికి తాత హనుమపురం రావడంతో తాత నుండి శ్రీరాములు చిన్నారిని బలవంతంగా లాక్కున్నారు. అనంతరం చిన్నారిని గ్రామ శివారుకు తీసుకువెళ్లి గొంతు నలిమి చంపేశారు. తిరిగి ఇంటికి వచ్చి పాప స్పృహ తప్పినట్లు సైగలు చేయడంతో అప్రమత్తమైన కుటుంబ సభ్యులు చెరువు సమీపంలోకి వెళ్లి చూడగా చిన్నారి స్పృహ తప్పి పడిపోయి ఉండడానికి గమనించారు. అనంతరం వైద్య పరీక్షల కోసం హాస్పిటల్ కు తరలించగా, అప్పటికే చిన్నారి మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. చిన్నారి తండ్రి పోలీస్ స్టేషన్లో లొంగిపోయినట్లు సమాచారం. తమ అత్తవారి తరపునే తన చిన్నారిని హత్య చేసినట్లు తల్లి తరపు బంధువులు ఆరోపిస్తున్నారు. చిన్నారి హత్యకు కారణమైన నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు....

## ఎనగందుల శివాజీకి 'దళిత రత్న' అవార్డు



**బెల్లంపల్లి ఏప్రిల్ 15(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్లోని రవీంద్రభారతిలో మంగళవారం నిర్వహించిన భారత రాజ్యాంగం నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లా,బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఎనగందుల శివాజీ కి 'దళిత రత్న' అవార్డును ప్రదానం చేశారు.జయంతి ఉత్సవాల కో-చైర్మన్ డి.సుదర్శన్ బాబు అలాగే దండు సురేందర్,చిలుక రాజ నర్సు ప్రముఖులు ఈ అవార్డును అందజేసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎనగందుల శివాజీ మాట్లాడుతూ... బాబా సాహెబ్ డా. అంబేద్కర్ లాంటి గొప్ప మహనీయుని జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ పురస్కారాన్ని అందుకోవడం నా బాధ్యతను మరింత పెంచిందన్నారు. 'దళిత బహుజన సమాజ సేవలో భాగస్వామ్యం కావడం తన అదృష్టమని, ఈ అవార్డును తనతో పాటు సామాజిక మార్పు . రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా అణగారిన వర్గాల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నన్ను గుర్తించి ఈ గౌరవాన్ని కల్పించిన దండు సురేందర్,కొంగరి శంకర్, అలాగే చిలుక రాజనర్సు లకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు...


## గర్గుల్ విద్యార్థిని కలిగోట వీణ ను అభినందించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కలిగోట వీణ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరుస్తూ గర్వకారణంగా నిలిచింది. ఇటీవల రాంచీ, రాజగిర్లో నిర్వహించిన సబ్ జూనియర్ నేషనల్ హాకీ చాంపియన్షిప్లలో ఆమె అద్భుత ప్రదర్శనతో లిభారత జట్టుకు ఎంపికైంది. ఈ ఇండియన్ టీం క్యాంప్ ఏప్రిల్ 19 నుండి భోపాల్లోని సాూ× సెంటర్లో నిర్వహించబడనుంది. ఇక్కడి నుంచే జపాన్లో జరగనున్న సబ్ జూనియర్ (ఖ-18) ఆసియా కప్కు భారత జట్టు కు ప్రాతినిధ్యం వహించనుంది. అండర్ 18 ఇండియన్ టీం కి సెలెక్ట్ అయిన కలిగొట వీణ ను కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తన చాంబర్ లో అభినందించి, శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇల్లు లేని అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం...

డిసిసి జిల్లా కార్యదర్శి ఆశ బోయిన శ్రీనివాస్ , మండల పార్టీ అధ్యక్షులు అనంతరెడ్డి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** ఇల్లు లేని అర్హత కలిగిన నిరుపేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆశ బోయిన శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి లు అన్నారు.దాంట్లో భాగంగానే ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని అన్నారు. బుధవారం నాడు మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులైన నక్క సరిత - లక్ష్మీ నరసింహులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. . లబ్ధిదారు కుటుంబానికి నూతన వస్త్రాలను కాంగ్రెస్ నాయకులు సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సహకారంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వడానికి ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలను అందిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్,, దోమకొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు ముదిరాజ్. రాజు, భాస్కర్ రెడ్డి, ముత్యం గౌడ్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించిన వేల్పుగొండ,సింగరాయపల్లి, గౌడ సంఘం సభ్యులు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానం చేసి వేల్పుగొండ,సింగరాయపల్లి గౌడ సంఘం సభ్యులు బుధవారం శాలువాలతో సన్మానించారు. అనంతరం ఇతర పార్టీల నుండి వచ్చిన వారిని కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై బీజేపీ, బిఆర్ఎస్,పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి,ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.బీజేపీ పార్టీ యువకులు,రేవంత్ రెడ్డి పాలన బాగుందని అది చూసి మేం పార్టీలో చేరుతున్నామని తెలిపారు, టిపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ .రాబోయే ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలుపించుకోనేలా కృషి చేయాలనీ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని అకాంక్షించారు. కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి పనులు.ఈ కార్యక్రమంలో, రమేష్ గౌడ్, శంకర్ గౌడ్, వెంకట్ గౌడ్, రాజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమా స్వామి గౌడ్, అంజా గౌడ్, నవీన్ గౌడ్, చరణ్ గౌడ్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.

## కాట్రేనికోనలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవం



**కాట్రేనికోన ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** కాట్రేనికోన మండల కేంద్రం కాట్రేనికోనలో బుధవారంఅన్న క్యాంటీన్ ప్రారంభించిన ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు . పేద ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన భోజనం అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందని తెలిపారు. ముమ్మిడివరం ప్రధాన కేంద్రంలో ఇప్పటికే అన్న క్యాంటీన్ ప్రారంభించగా, ఇప్పుడు కాట్రేనికోనలో మరో క్యాంటీన్ ప్రారంభించడం ద్వారా పేదల ఆకలి తీర్చే దిశగా మరో ముఖ్యమైన అడుగు ముందుకు వేసిందని అన్నారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదలకు అందుబాటులో తక్కువ ధరలో భోజనం అందించడం ద్వారా వారి జీవితాల్లో మార్పు తీసుకురావడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో కూడా అన్న క్యాంటీన్స్ను విస్తరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## మట్టిలో మాణిక్యం ప్రవీణ్ కుమార్



**మార్కాపురం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** సాధన జూనియర్ కళాశాల చదువుతున్న ఉప్పలపాటి ప్రవీణ్ కుమార్ ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470కి 466 మార్కులు సాధించింది.సాధన జూనియర్ కళాశాలలో మార్కాపురం జిల్లాలోని మొదటి స్థానంలో నిలిచారు.ప్రవీణ్ కుమార్ అధ్యాపకులు,స్నేహితులు అభినందనలు తెలిపారు.ప్రవీణ్ కుమార్ తల్లిదండ్రులు ఉప్పలపాటి సామేలు,ఉప్పలపాటి మేరీలు రోజువారి కూలి పనికి తన కుమారుని ఎంతో కష్టపడి చదివించారు.ప్రవీణ్ కుమార్ తన తల్లిదండ్రుల రెక్కల కష్టంతో చదువుతున్నారని బాగా చదివి తల్లిదండ్రులని బాగా చూసుకోవాలనే లక్ష్యంతో ప్రవీణ్ కుమార్ చిన్ననాటి నుంచే చదువుపై ఉన్న ఆసక్తి,దృఢ సంకల్పం, క్రమశిక్షణ అతనిని ఈ స్థాయికి చేర్చాయి.ప్రతి తరగతిలోనూ మెరిసిన ప్రవీణ్ కుమార్ ఇంటర్ ఎంపీసీ మొదటి సంవత్సరంలో అద్భుతమైన ఫలితాన్ని సాధించడం గర్వించదగ్గ విషయం.సాధన జూనియర్ కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ పట్టుదల కలిగిన విద్యార్థి అని, ప్రశ్నలు అడిగే తత్వం, సుదీర్ఘ సమయం చదువుకు కేటాయించడం అతనికి ప్రత్యేకత అని పేర్కొన్నారు. పలువురు అతనిని కలిసిన సందర్భంలో మాట్లాడుతూ ప్రవీణ్ కుమార్ లాంటి ప్రతిభావంతులు మన సమాజానికి రోల్ మోడల్ అన్నారు. అబ్బాయిలలో ఇంతటి సామర్థ్యాన్ని ఇలా ప్రదర్శిస్తే,అది సమాజాన్ని శక్తివంతం చేస్తుందని ప్రశంసించారు. అనేక మంది ప్రవీణ్ కుమార్ ను ఆశీర్వదిస్తూ ఉన్నత చదువులు పూర్తిచేసి గొప్ప స్థాయిలో ఎదగాలని పలువురు ఆకాంక్షించారు.

# డిలిమిటేషన్ తో దక్షిణానికి తీవ్ర నష్టం...!



జనగణనలో కుల గణన చేపట్టాలి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న నియోజకవర్గం దక్షిణ భారత దేశానికి తీవ్రంగా నష్టం జరుగుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు వి హనుమంతరావు అన్నారు..బుధవారం జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత అధ్యక్షతన స్థానిక యాదవ్ సంఘం భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్లో కనీసం ప్రతిపక్షాల సంప్రదింపులు లేకుండానే తన ఇష్టానుసారంగా చేపడుతుందన్నారు..ప్రస్తుతం మోడీ ప్రభుత్వం చేపడుతున్న ఈ పందా ద్వారా ఉత్తర భారత దేశంలో ఎక్కువ పార్లమెంటు సీట్లు పెరుగుతున్నాయని, దేశంలో తక్కువ సీట్లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు..ఉత్తర భారతదేశంలో పెరుగుతున్న సీట్ల వల్ల అధికారంలోకి రావడం సులభం అవుతుంది అనే ఉద్దేశంతో బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు..కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జన గణనలో కులగన తప్పనిసరిగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. కులగనన చేస్తేనే దేశంలో తమ జనాభా తెలుస్తుందని తద్వారా బడ్జెట్లో వాటా,రాజకీయ అధికారంలో తమ భాగస్వామ్యం పెరుగుతుందన్నారు ప్రభుత్వం తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లు బీసీలకు ప్రత్యేక కోట నిర్వహించాలని డిమాండ్ చేశారు. జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ కావాలని డిమాండ్ చేస్తున్న ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన మోడీ స్పందించకపోవడం ఆసియాస్పదమన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన చేపట్టమన్నారు. ఇండియాను హిందూ దేశంగా మార్చేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన విమర్శించారు. అయితే మన దేశం ఎప్పుడైనా సెక్యులర్ దేశంగానే ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు..బలహీన వర్గాలకు ప్రజలకు అన్యాయం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని ఆయన హెచ్చరించారు. జనగణనతో పాటే కులగరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 16న ఢిల్లీలో జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున హాజరు కావాలని అనగారిన వర్గాల నాయకులకు కార్యకర్తలకు విహెచ్ పిలుపునిచ్చారు. డిసిసి అధ్యక్షులు పూన్న కైలాస నేత అధ్యక్షతన జరిగిన ఈ విలేకరుల సమావేశంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు జిల్లపల్లి పరమేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ,ఎస్సీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి,సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గుర్రంపోడు కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, పోకల అశోక్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు వేముల గోపీనాథ్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి,గుడిపాటి లక్ష్మీనరసయ్య, ముంతాజ్ అలీ, అన్నెబోయిన సుధాకర్,నోముల జనార్ధన్, రవీందర్ రెడ్డి, ధనుంజయ, సైదులు,మేకల సాగర్ రెడ్డి, జిల్లా వెంకటేశం, జస్వంత్, చిలుకరాజు సతీష్, జేరిపోతుల రమేష్ గౌడ్ వెంకట నరసయ్య, కర్నాటి యాదగిరి, గాజుల శ్రీనివాస్, రాజేందర్ రెడ్డి, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఏర్పుల శ్రవణ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, కట్టెల శివ, జనార్దన్ గౌడ్, కార్తీక్ రెడ్డితదితరులు పాల్గొన్నారు...

# గొర్లమంద కాడి ముచ్చట్లు....

మారాల్సింది ప్రజలే......!

నాయకులు కాదు....?

ఎవరో వస్తారని ఏదో చేస్తారని.....?

**ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** ఎదురు చూసి మోసపోకుమా....! నిజము మరచి నిదురపోకుమా...!చాలీ చాలాలని పూరిగుడిసెలో......కాలేకడుపుల పేదలకుమందులు లేని ఆసుపత్రిలో పడిగాపులు పడి రోగులఅరణ్య రోదనలుతరతరాలుగా పెత్తందారుల వలపువల పాలనలో చిక్కిన జనం అజ్ఞానానికి బలియైపోయిన భావితరం...! అందుకే.. మారాల్సింది జనం...నాయకులు కాదు... ఓటును బీరు, బిర్యానికి, నగదు కు అమ్ముకున్నంత కాలం అమ్ముకున్న వారి బతుకుల్లో వెలుగులు నిండక పొగ పెత్తం దారుల వేసే సంకెళ్ల తో బానిస బతుకులు బతకాల్సిందే....! మన బిడ్డల భవిష్యత్తు ను మనమే నాశనం చేస్తూ వారు మన కడుపులో పురుడు పోసుకున్నందుకు వారి కర్మ ఫలం మన వెంటే వెంటాడుతూ వస్తుంది నగ్న సత్యమే...! పెత్తందారి పాలకులు నజ్రాణాలతో ఎర వేస్తూ జాతి సంపదను దోచుకు తింటూ అప్పుల కుప్పను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రకుల పేదల నెత్తిన పెడుతున్నది యదార్థం. అన్ని రంగాల్లో ఆధిపత్యకులాల వారి అజమాయిషీ ఎట్లా కొనసాగుతున్నది. బీసీలు ఏ విధంగా వంచనకు గురవుతున్నారు అనే అంశంపై బావజాల వ్యాప్తి చేయాలి. 12% ఉన్నమని రెడ్డీలు రెచ్చిపోతున్నరు ఇక్కడ యాబై శాతం కంటే ఎక్కువ ఉన్నవాళ్ళు ఏమిచెయ్యాలో ఆలోచించుకోవాలి..జనాభాలో పిడికెడు ఉన్నా రెడ్లు మాత్రమే పాలకులట మరి మిగతా అగ్రకులాలవారు పాలనకు దద్దమ్మలా.. ఆవర్గాలు ఆలోచన చేయాలి. సమాజంలో ఒక జాతిఎదుగుదల ఒక జాతి తో ముడిపడి ఉన్నాయని ఏ జాతి సహకారం, సేవలు, భరోసా ఇవ్వకుంటే విర్రావిగే జాతి పని గోవిందా..! గోవిందానే....ఆ సోయి లేకుండా కించ పర్చే మాటలు పెత్తం దారి జాతి మాట్లాడితే నేడు రాజ్యాధికారం దక్కని జాతులు చేతులు ముడుచుకొని కూర్చునే స్థితిలో లేరు. నాటి తెలంగాణ సాయుధ పోరాటం, తొలిదశ, మలిదశ, తెలంగాణ సాధన పోరాటం పటిమను పునికి పుచ్చుకున్నారు. ఏ ప్రజా ఉద్యమం అయినా రాజ్యాధికారం దక్కని జాతుల పోరాటాల ఫలితమే అని పోరాటాల చరిత్ర చెబుతుంది. తెలంగాణాలో ఇంకా రాజ్యాధికారం దక్కని జాతులు ఇప్పటికైనా చెప్పుడు మాటలు వినకుండా త్రికరణ శుద్ధితో రాజ్యాధికారం కోసం" వైకుంఠపాలి" ఆటలో నిచ్చెనా మెట్లు ఎక్కాలి తప్పా.. అగ్రకుల పెత్తం దారి చెక్కిలిగిలి చేష్టలకు మోసపోయి "పాము "మింగితే తోకన చేరిన చందంకు అధికారం దక్కని జాతులుగురికాకుండా చైతన్యం కావాల్సిన సమయం అస్సన్నమైంది. చెప్పాల్సింది చాలావుంది.. చదవాల్సింది మిగిలే ఉంది....

# ఎండల నుండి మనల్ని మనమే రక్షించుకుందాం



మంత్రి సీతక్క...

**హైదరాబాద్ ఏప్రిల్ 15. (అఖండభూమి న్యూస్):** అత్యవసర పరిస్థితులలో తప్ప ఇతర సమయాలలో ఎండల వేటి నుండి రక్షించుకునేందుకు ప్రజలు బయటకు రావద్దని మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క ప్రజలకు సూచించారు. బుధవారం నాడు ఆమె అఖండభూమి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్ర ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మార్గ నిర్దేశం చేశారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు బయటకు రావద్దని తెలిపారు. బయటకు వస్తే తలకు టోపీ, తలపాగా తప్పనిసరిగా ధరించాలని అన్నారు. ఎండ దెబ్బ తగిలే ప్రమాదం ఉందని అన్నారు. ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. అధికారులు గ్రామాలు, పట్టణాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ స్థాయిలో తాగునీటి సౌకర్యాలను కల్పించాలని అధికారులకు దశా దిశా నిర్దేశం చేశారు. ఉపాధి హామీ కార్మికులకు ప్రత్యేక సూచనలు చేశారు. పని ప్రదేశాలలో తాగునీటి వసతి ఏర్పాటు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో పనిచేసే ప్రాంతాలలో తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్మికుల ఆరోగ్యం అత్యంత ముఖ్యం అని స్పష్టం చేశారు. ఎండ నుండి రక్షించుకునేందుకు అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# 15 రోజుల్లోనే 4 లక్షల 30 వేల ఆదాయం

-తాగుతున్నారు-పట్టుబడుతున్నారు- జరిమానాలు కడుతున్నారు..

-మందుబాబులు తగ్గట్లేదు..

-పోలీసులు వారిని వదలట్లేదు..

-శభాష్ ఆర్మూర్ పోలీస్..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మందు సేవించి వాహనాలు నడపవద్దని పోలీసు అధికారులు హెచ్చరించిన మందుబాబులు వెనక్కి తగ్గడం లేదు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే మోటార్ వాహనాల చట్ట ప్రకారం పదివేల నుండి 15 వేల వరకు జరిమానా తో పాటు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని పోలీసు శాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్న లెక్కచేయకుండా మందుబాబులు తప్ప తాగి పోలీసులకు పట్టుబడుతున్నారు. జైలు పాలై, జరిమాణాలు కట్టి ప్రభుత్వ ఖజానాను పెంచుతున్నారు. ఆర్మూర్ పోలీస్ శాఖ అధికారులు చేస్తున్న స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 15 రోజుల్లో 51 మంది పోలీసులకు పట్టుబడ్డారు. వీరిని కోర్టులో హాజరుపరచగా మెజిస్ట్రేట్ 43 మందికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున జరిమానా విధించి. 8 మందికి సాధారణ జైలు శిక్ష వేశారు. దీంతో మందుబాబులు 15 రోజుల్లోనే ప్రభుత్వానికి 4 లక్షల 30 వేల వారి ఆదాయాన్ని సమకూర్చి పెట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టు బిగిస్తున్న పోలీసు శాఖ అధికారులకు ప్రజలు శభాష్ ఆర్మూర్ పోలీస్ అంటూ కొనియాడుతున్నారు.

# అక్షర పాలిసెట్ కోచింగ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

పాలిటెక్నిక్ కోర్సులతో ఎన్నో ఉద్యోగ అవకాశాలు..

పరీక్ష విధానాన్ని తెలియజేసిన ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకుడు జాలిగామ శ్రీకాంత్..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని విజన్ జూనియర్ కళాశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు అక్షర పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును,పాలీసెట్ నమూనా పరీక్ష ను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ గణిత శాస్త్ర అధ్యాపకులు జాలిగామ శ్రీకాంత్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కోర్సులతో ఎక్కువగా ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వ ప్రైవేటు రంగంలో ఉన్నాయని,ఈ విద్యా సంవత్సరంలో కొత్త కోర్సులను కూడా ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోటీ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు దానికి అనుగుణమైన ప్రణాళికలను రూపొందించుకొని ర్యాంకులను సాధించాలని విద్యార్థులకు సూచించారు. అక్షర పాలిటెక్నిక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రస్తుతం పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ లో ర్యాంకులు సాధించడానికి కావాల్సిన శిక్షణను అందజేయడం జరుగుతుందని,అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం విద్యార్థులకు వారి యొక్క సూచనలను సలహాలను అందజేస్తారని ఈ అవకాశాన్ని కామారెడ్డి జిల్లా విద్యార్థులు అందరూ ఉపయోగించుకోవాలని అన్నారు మరిన్ని వివరాలకు 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు.

# తుగ్గలి ఏఎస్ జూనియర్ కాలేజీ విద్యార్థిని ప్రతిభ 802 మార్కులతో టాప్



**తుగ్గలి ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన తుగ్గలి లోని ఏఎస్ జూనియర్ కాలేజీలో విద్యార్థిని ఎం. భవిత ఇంటర్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి 1000 మార్కులకు గాను 802 మార్కులు సాధించి కాలేజీ టాప్‌గా నిలిచింది. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ తిప్పయ్య భవితకు అభినందనలు తెలియజేస్తూ ప్రత్యేకంగా అప్రిసియేషన్ సీల్డ్ అందజేశారు. ఆమె కృషి, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని ప్రశంసించారు. అలాగే భవిత తల్లిదండ్రులకు కూడా కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థిని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు మంచి విలువలను అలవర్చుకుని జీవితంలో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా కాలేజీ సిబ్బంది, ఉపాధ్యాయులు భవితకు శు భాకాంక్షలు తెలిపారు.

# నయా ఉదారవాదం తాకిడి, జాతీయ ఉద్యమ స్ఫూర్తికి విఘాతం




**ఆలేరు ఏప్రిల్ 15. (అఖండభూమి న్యూస్):** ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు సంయుక్తంగా సాగిస్తున్న యుద్ధం విషయంలో భారత ప్రభుత్వం ఇంత నీచమైన స్థాయిలో పిరికిపందల వ్యవహరించడానికి దేశ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇటీవల బ్రిటన్ 50 దేశాల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసింది. ఆ సమావేశానికి భారతదేశ ప్రతినిధులు సైతం హాజరు అయ్యారు. ఆ సమయంలో హార్మోజ్ జల సంధిని మూసివేసినందుకు ఇరానును తీవ్రంగా విమర్శించారే తప్ప, ఇరాన్ దేశంపై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు సంయుక్తంగా చేస్తున్న దాడి గురించి పల్లెత్తు మాట కూడా అనకపోవడం దేనికి సంకేతం. ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో గల్ఫ్ లోని ఇతర దేశాల మీద ఇరాన్ దేశం జరుపుతున్న దాడులను ఖండిస్తూ ఒక తీర్మానం చేశారు. దాని ప్రతిపాదకులలో భారత్ కూడా ఒకటి (వాస్తవానికి ఇరాన్ గల్ఫ్ లో ఏర్పాటైన అమెరికన్ సైనిక స్థావరాలపైనే దాడి ఎక్కు పెట్టింది). ఆ సందర్భంలో కూడా ఎక్కడ అమెరికా, ఇజ్రాయిల్ కూటమిని విమర్శించలేదు. ఇరాన్ అగ్రనేత హయ్యతుల్లా అలీ కమీని హత్య పట్ల, మినాబ్ లో 175 మంది అమాయకులైన పాఠశాల పిల్లలను దారుణంగా బాంబు దాడిలో చంపడం పట్ల సంతాపాన్ని ప్రకటించడానికి కూడా భారత్ కి చాలా వారాలు పట్టాయి. ఇటువంటి పిరికితనం ప్రదర్శిస్తున్నది కేవలం భారతదేశం మాత్రమే కాదు. ద్వంద ప్రమాణాలతో కూడిన ఐక్యరాజ్యసమితి తీర్మానాన్ని బలపరిచిన 135 దేశాలు ఉన్నాయి. ఆ విధంగా చేయకపోతే ఎక్కడ అమెరికాకు ఆగ్రహం కలుగుతుందోనని ఆ దేశాలు భయపడుతున్నాయి. నిజానికి కొద్దిపాటి వేళ్ళ మీద లెక్కపెట్టగల దేశాలు మాత్రమే అమెరికా, ఇజ్రాయిల్ కూటమి ఇరాన్ పై చట్ట విరుద్ధంగా, అనైతికంగా సాగిస్తున్న యుద్ధాన్ని నిర్ధాంతంగా ఖండించగల దమ్ము, ధైర్యాన్ని ప్రదర్శించాయి. ఈ పరిస్థితి తీవ్రంగా ఆందోళన కలిగిస్తుంది. ప్రపంచంలో వలస విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సాగిన పోరాటాలు ఆయా దేశాల, జాతుల సర్వభౌమాధికారాన్ని అందరూ గౌరవించి, గుర్తించాలన్న మూల సూత్రంపై ఆధారపడి నడిచాయి. వలస పాలన కాలం అంతమైన అనంతరం ఇంతవరకు ఆ సూత్రాన్ని గౌరవిస్తున్నారు. కానీ ఇప్పుడు ఐక్యరాజ్యసమితి తీర్మానం ఆ మూల సూత్రాన్ని, వలస పాలన రద్దు వెనుక ఉన్న ప్రతిపాదనను ధ్వంసం చేస్తుంది. ఈ మూడవ ప్రపంచ దేశాలన్నీ స్వాతంత్రాన్ని, సర్వ బహుమతికారాన్ని సాధించడం కోసం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా దీర్ఘకాలం అనేక కష్టాలకు వచ్చి పోరాడిన చరిత్రలు ఉన్నాయి. ఇప్పుడు ఆ సర్వభౌమాధికారాన్ని సాటి మూడవ ప్రపంచ దేశం విషయంలో తన సైనిక బలంతో అమెరికన్ సామ్రాజ్యవాదం త్రునికరిస్తున్నప్పుడు ఈ దేశాలన్నీ ఇంత పెరికితనంతో వ్యవహరించడం చిక్కు ప్రశ్నగానే మిగిలిపోతుంది. ఈ ప్రశ్నకు సమాధానం తెలియాలంటే ముందు మన ప్రపంచంలో నయ ఉధరవాదం చేసిన రెండు బీటాలను లేదా పగుళ్లను మనం తెలుసుకోవాలి. మొదటిది సామ్రాజ్యవాద వలసాధిపత్యానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాల క్రమంలో జాతి అనే భావన రూపొందింది. ఈ భావన పశ్చిమ యూరప్ దేశాలలోని జాతి భావన కన్నా మౌలికంగా భిన్నమైనది. మొదటి తేడా పశ్చిమ యూరప్ జాతి భావన ఒకానొక అంతర్గత శత్రువును లక్ష్యంగా చేసుకొని, ఆ శత్రువుకు వ్యతిరేకంగా తక్కిన ప్రజానీకాన్ని ఐక్యం కావాలని కోరుతుంది. కానీ వలసాధిపత్యానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముందుకొచ్చిన జాతీయ భవనలో ఎటువంటి అంతర్గత శత్రువు ఎవరు ఉండరు. ఈ భావన అందర్నీ కలుపుకొని పోయే భావన మాత్రమే. రెండవ తేడా పశ్చిమ యూరప్ జాతి భవన్లో విస్తరణ కాంక్ష కలగల్సి ఉంది. అదే వలసాధిపత్య వ్యతిరేక పోరాటంలో ముందుకొచ్చిన జాతి భావన ఎటువంటి విస్తరణ కాంక్షనైనా వ్యతిరేకిస్తుంది. మూడవ తేడా పశ్చిమ యూరప్ జాతి భావన దేశాన్ని ప్రజలకు అతీతమైన ఒక దేవతా మూర్తిగా చిత్రీకరించి ప్రజలందరూ దానికి విధేయులుగా వ్యవహరించాలని బోధిస్తోంది. అదే వలసాధిపత్యానికి వ్యతిరేకంగా తలెత్తిన జాతి భావన దేశం అంటేనే ప్రజలు అని స్పష్టంగా ప్రకటిస్తుంది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం అనేది ఒక బహుళ వర్గ పోరాటం. అదుపులోకి భిన్న వర్గాల ప్రజలను కలుపుకొని రావాలి. ఆ క్రమంలోనే ఇక్కడ జాతి భావన అనేది యూరోపియన్ భావనకు భిన్నంగా ఆవిర్భవించింది. స్వాతంత్రం అనంతరం ప్రభుత్వ నియంత్రణలో హార్దిక వ్యవస్థ నడిచే విధానం అమల్లోకి వచ్చింది. ఆ విధానం పెట్టుబడిదారీ వ్యవస్థ క్రమాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ, పెట్టుబడిదారి వర్గం దేశ అభివృద్ధి పేరుతో అడ్డగోలుగా వ్యవహరించడానికి వీలు లేకుండా ఆంక్షలు విధించింది. ప్రభుత్వానికి బహుళ వర్గాల మద్దతు అవసరం కనుక దానిని నిలబెట్టుకోవడానికి అలా చేసింది. ఎందుకు పెట్టుబడుదారులు కూడా పెద్దగా అభ్యంతరం ఏమీ చెప్పలేదు. సామ్రాజ్యవాదం నియంత్రణ నుండి బయటపడి తాము వేగంగా అభివృద్ధి చెందాలంటే రాజ్యం స్వయం నిర్ణయం శక్తితో వ్యవహరించాల్సి ఉంటుంది. సామ్రాజ్యవాదం ముందు లొంగుబాటును ప్రార్థించకూడదని వారు అంగీకరించారు. ఈ నేపథ్యంలో రూపొందిన అభివృద్ధి క్రమం దేశంలో ప్రభుత్వ రంగం పెద్ద ఎత్తున అభివృద్ధి చెందడానికి దారితీసింది. మూడవ ప్రపంచ దేశాలలో ఎక్కువ భాగం అలిగిన విధానాన్ని అనుసరించడం ఈ క్రమానికి తోడైంది. ఇటువంటి వ్యవస్థలో మధ్యస్థ వర్గాలు నిర్ణయాత్మకంగా వ్యవహరించగలిగాయి. ప్రభుత్వ రంగం, అలిన విధానం ఈ రెండు స్వాతంత్రంలో రెండు ముఖ్యమైన లక్షణాలుగా ముందుకు సాగాయి. పెట్టుబడి ప్రపంచీకరణ ఎప్పుడైతే వేగం పొందుతుందో అప్పటి నుండి పరిస్థితులు మారిపోయాయి. దేశంలోని గుత్త పెట్టుబడి దారి వర్గం అంతర్జాతీయ పెట్టుబడితో మమేకమైంది. అంతవరకు అనుసరిస్తూ వచ్చిన అభివృద్ధి క్రమానికి నీళ్లు వదిలాయి. సమాజంలోని వృత్తి నిపుణులు, బ్యూరో క్రాట్లు తమ బిడ్డలు సంపన్న పెట్టుబడిదారీ దేశాల్లో స్థిరపడాలని బలంగా కోరుకున్నారు. అందుచేత వారంతా నయ ఉధరవాద వ్యవస్థకు గట్టి మద్దతు దారులుగా నిలిచారు. భూస్వామ్య వర్గాలు సైతం నయ కుదరవాద వ్యవస్థలోనే తమ భవిష్యత్తును నిర్మించుకోవడానికి సిద్ధపడ్డాయి. టీ తరగతులన్నీ కలిపి కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, చిన్న ఉత్పత్తిదారులకు, చిన్న జీతగాళ్లకు వ్యతిరేకంగా బలంగా నిలిచాయి. ఆ విధంగా సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమంలో భాగంగా రూపొందిన బహుళ వర్గ ఐక్య సంఘటన బీటలు వారింది. సామ్రాజ్యవాద ఆధిపత్యానికి, సంపన్న పెట్టుబడి దారి దేశాలకు వ్యతిరేకంగా జాతి ఐక్యంగా వ్యవహరించడం అప్పటివరకు ఉన్న ధోరణి, ఇప్పుడు దానికి బదులుగా దేశీయ, బహుళ దేశ బడా పెట్టుబడి కుమ్మక్కై దేశంలో తాము అనుసరించే అభివృద్ధి విధానాలను వ్యతిరేకించే అన్ని సామాజిక తరగతులను ప్రగతి నిరోధక శక్తులుగా పరిగణించే ధోరణి తలెత్తింది. జిడిపి వృద్ధి మాత్రమే సర్వస్వం అయ్యింది. ప్రైవేట్ కార్పొరేటర్ ప్రయోజనాలే ఇప్పుడు దేశ ప్రయోజనాలుగా మారాయి. వాటికోసం పనిచేయడమే తప్ప తక్కిన అన్ని వర్గాల బాధ్యతగా అయిపోయింది. ఆ విధంగా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో రూపొందిన జాతి భావన బీదలు వారింది. ఇక ఇప్పుడు సామ్రాజ్యవాదం నుండి విముక్తి కోరుకోవడం అనేది ఎంత మాత్రం లక్ష్యంగా లేదు. నయా ఉదారాబాద్ చట్టాన్ని పరిరక్షించడమే ఏకైక లక్ష్యంగా మారిపోయింది. ముందు పేర్కొన్న రెండు బీటలలో అది మొదటిది ఇప్పుడు నయా ఉధరవాద ప్రభుత్వం తీసుకునే వైఖరి దేశ సర్వభౌమాధికారాన్ని పటిష్టపడుతుందా లేక బలహీనపరుస్తుందా అన్నది ప్రామాణికంగా ఎంత మాత్రం లేదు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం బడా కార్పొరేటర్ ప్రయోజనాలను నెరవేరుతుందా లేదా అన్నదే ప్రధానం అయిపోయింది. బడా కార్పొరేట్ల ప్రయోజనాలే దేశ ప్రయోజనాలుగా అయిపోయాయి. అందుచేతనే మూడవ ప్రపంచ దేశాలలో ప్రభుత్వాలు అమెరికా ఇరాన్ యుద్ధంలో అనుసరించవలసిన వైఖరిని నిర్ణయించేది ఆ దేశంలోని బడా కార్పొరేట్ల ప్రయోజనాలుగా అయిపోయాయి. అందుచేత మూడవ ప్రపంచ దేశాల్లో ప్రభుత్వాలు అమెరికా ఇరాన్ యుద్ధంలో అనుసరించవలసిన వైఖరిని నిర్ణయించేది ఆ దేశంలోని బడా కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే తప్ప ఆ దేశ సర్వ బహుమతికర నిలబెట్టుకోవడం అనేది కానే కాదు. అందుకనే మూడవ ప్రపంచ దేశాలలో ఎక్కువ శాతం భయంకరమైన మౌనాన్ని పాటిస్తున్నాయి. నయా ఉధరవాదం కలిగిన రెండవ బీటా గురించి ఇప్పుడు చూద్దాం. నయా ఉధరవాద విధానాలను అనుసరించే మన ఎగుమతులు విపరీతంగా పెరుగుతాయని, ఆ పెరుగుదల ఆధారంగా దేశం కూడా వేగంగా అభివృద్ధి సాధిస్తుందని, ప్రభుత్వ నియంత్రణలోనే పాత పద్ధతిలో కొనసాగితే అటువంటి అభివృద్ధి సాధ్యం కాదని నమ్మబలికి ఆ విధానాలను మనపై రుద్దారు. కానీ ఈ వాద పూర్తిగా బూటకం అయినదని చరిత్ర నిరూపించింది. అన్ని దేశాలు ఎగువతులను పెంచడం మొదలుపెడితే వాటిని కొనుగోలు చేసేది ఎవరో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ఎగుమతులు పెరిగినంత మాత్రాన కొనుగోలు శక్తి పెరుగుతుందా, కాదా అనేది మిలియన్ డాలర్ ప్రశ్నగా మిగిలిపోతుంది. ఎగుమతి చేసే దేశాల మధ్య పోటీ విపరీతంగా పెరుగుతుంది. ఆ పోటీ పర్యవసానంగా పక్క దేశాన్ని దెబ్బతీస్తేనే తాము బాగుపడాలనే ధోరణి బలపడుతోంది. ఇప్పుడు బలమైన దేశాలు మరింత బలపడతాయి. బలహీన దేశాలు మరింత బలహీన పడతాయి. వాటిలో వృద్ధిరేటు పెరగకపోగా క్షీణిస్తుంది. అంతేకాక, ఈ అనారోగ్యకర పోటీ ఫలితంగా అలిగిన విధానాన్ని అనుసరించడం వెనక్కి పోతుంది. సామ్రాజ్యబజతీశాలను మంచి చేసుకోవడం ప్రధానమవుతుంది. మూడవ ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలిచి దాని దూకుడును అడ్డుకునే బదులు అదే సామ్రాజ్యవాదానికి దాసోహం అనడం మనం చూస్తున్నాం. తమ దేశంలోకి బహుళ జాతి పెట్టుబడిల ప్రవాహం వస్తే అప్పుడు తమ జిడిపి వృద్ధి రేటు పెరుగుతుంది కనుక ఆ పెట్టుబడుల ప్రవాహం తక్కిన దేశాల కన్నా తమ దేశంలోకి రావాలన్న తాపత్రయం నేడు పెరుగుతుంది. అలీన విధానం అనేది కనిపించకుండా పోతుంది. ఇలా అలినోద్యమం దెబ్బ తినడమే నయా ఉదారవాదం చేసిన రెండో బీట. ఇప్పుడు మనకి మూడవ ప్రపంచ దేశాల్లో ఎక్కువ భాగం ఇరాన్ మీద దాడిని ఖండించకుండా ఎందుకు మౌనంగా పాటిస్తున్నాయో అర్థం అవుతుంది. గత కొన్ని దశాబ్దాలుగా ఉధర్వాదం అటు సామ్రాజ్యవాద వ్యతిరేక స్వభావం కలిగి, అందర్నీ ఈ ఇముడుచుకుంటూ, ప్రజాతంత్ర లక్ష్యంతో కూడిన జాతి భావనలను, సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘీభావ స్వభావం కలిగిన అలినోద్యమ భావనను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ఆ రెండు భావనల స్థానంలో సామ్రాజ్యవాదం అనుకూలతను, అందుబాటును ప్రవేశపెట్టింది. దాని పర్యవసానాలనే నేడు మనం చూస్తున్నాం. పెట్టుబడి దారి విధానం ఎన్నడూ తనకు వ్యతిరేకంగా ఏ శక్తులు ఐక్యంగా వ్యవహరించడానికి సహించదు అనేది నగ్న సత్యం. కార్మికులు సంఘటితమై కార్మిక సంఘాన్ని పెట్టుకోవడాన్ని అది జీర్ణించుకోలేదు. సంపద ఉత్పత్తిదారులను, ముడి సరుకు సరఫరా దారులను ఐక్యం కానివ్వకుండా, విడివిడిగా చీల్చి కొల్లగొట్టడమే దాని విధానం. నయా ఉధరవాదం అంటేనే అవధుల్లేని పెట్టుబడి దారి దోపిడి పద్ధతులను అమలు చేయడం. అందుచేత అది ఏ దేశంలోనూ సామ్రాజ్యవాద వ్యతిరేక స్వభావం కలిగిన ఉద్యమాలను, ఆయా వర్గాలు ఈ ఉద్యమాలలో ఐక్యం కావడానికి సహించదు. అదే మాదిరిగా సామ్రాజ్యవాద ఆధిపత్యానికి వ్యతిరేకంగా మూడవ ప్రపంచ దేశాలు అలీనా ఉద్యమం పేరిట ఐక్యంగా వ్యవహరించడానికి కూడా అది సహించదు. ఈ మూడవ ప్రపంచ దేశాల్లోని ప్రభుత్వాలు బడా కార్పొరేట్ల ప్రయోజనాలను నెరవేర్చే పనిలో తలమును కలయి ఉన్నాయి. అమెరికా ఆధిపత్యాన్ని ఎదిరించి, ప్రతిఘటిస్తున్న ఇరాన్ కు అవి సంఘీభావంగా నిలిచి మద్దతు తెలియాల్సి ఉంది. దేశంలోని ప్రజానీకమే, మూడవ ప్రపంచ దేశాల సర్వ బహుమతికారాన్ని కాపాడుకోవడం కోసం ముందుకు రావలసిన తక్షణ అవసరం ఎంతైనా ఉంది.

# గనులపై కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలపై పరిస్కారం కొరకు టీఎన్టీయూసి ఆధ్వర్యంలో కార్మిక బాట






**బెల్లంపల్లి ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ సివిల్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో బుధవారం సింగరేణి కార్మిక బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సింగరేణి కార్మికుల యొక్క పెండింగ్ సమస్యలపై అలాగే కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వారిని అడిగి తెలుసుకోవడం కొరకు వెళ్లడం జరిగింది.బెల్లంపల్లిలో సింగరేణి ఆధీనంలో ఉన్నటువంటి 34వార్డులకు సింగరేణి యాజమాన్యం ఆధీనంలో ఉన్నటువంటి వార్డులకు నీటి సరఫరా క్వార్టర్స్ మరమ్మత్తు లాంటి పనులను చేయుట కొరకు ఆఫీసు ఏర్పాటు చేయడం జరిగింది.కానీ ఎన్నో సంవత్సరాల క్రితం బస్తీల్లో వేసినటువంటి వాటర్ పైప్ లైన్ చేదలు బట్టి చీకిపోయి పైపులకు రంధ్రాలు పడి కొన్ని వార్డులలో నీరు వృధాగా పోతున్నాయి.అట్టి విషయాన్ని జె ఈ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.జేఈ మా దగ్గర పైపులు మరమ్మత్తు చేయుటకు మెటీరియల్స్ లేవు పర్మనెంట్ వెల్డర్ కూడా లేడు అలాగే సివిల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న కార్మికులకు క్యాంటీన్ త్రాగుటకు కనీసం మంచినీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదు కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కోల్ ఇండియా లో కాంట్రాక్ట్ కార్మికులకు ఫస్ట్ క్యార్తగిరి వేతనం చెల్లిస్తున్న సింగరేణిలో మాత్రం చెల్లించటం లేదు,సివిల్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులచే ఎనిమిది గంటల పని చేయించాలని ఉన్న కాంట్రాక్టర్లు 12 గంటల పని చేయించుకుని వారి శ్రమకు తగ్గ వేతనం సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టుకు చెల్లించిన కాంట్రాక్టర్లు మాత్రం వారికి సరియైన వేతనం చెల్లించడం లేదు అని కాంట్రాక్ట్ కార్మికులు డ్రైవర్లు కు సరియైన వేతనాలు చెల్లించాలని టిఎన్టిసి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్మిక బాట కార్యక్రమంలో పలు విషయాలను టిఎన్టియుసి నాయకుల దృష్టికి తీసుకురావడం జరిగింది.అలాగే బెల్లంపల్లిలో బొగ్గుని క్షేమాలు అయిపోయినందున ఖాళీగా ఉన్నటువంటి క్వార్టర్స్ ను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మని రామ్ సింగ్ కోరారు.సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం గా గెలిచినటువంటి కార్మికుల యొక్క సమస్యల పరిష్కరించడంలో విఫలమవడం వలన మేనేజ్మెంట్ కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని వెంటనే మందమరి జిఎం సివిల్ డిపార్ట్మెంట్ లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల సివిల్ డిపార్ట్మెంట్ ఆఫీసు అలాగే జీఎం ఆఫీసు ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పి.మణిరామ్ సింగ్ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గజ్జి దుర్గయ్య,ఉపాధ్యక్షులు గైని తిరుపతి,బొల్లు మల్లయ్య,బి. కుమార్,ఎం.రాజయ్య,ఎండి.అన్వర్, ఎస్ ఎస్.పాండే,జి.శ్యామ్, మేకల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి


మట్టిలో మాణిక్యాలైన విద్యార్థులు వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలతో విజయాలు...

చైర్మన్ కే . అంకమ్మరావు (ఏఓ) పి .బాలు నాయక్

**పుల్లల చెరువు ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం వాగ్దేవి బాలికల జూనియర్ కళాశాలలో ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి మరోసారి తన సత్తా చాటింది. తక్కువ ఫీజులతో అత్యుత్తమ బోధన అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్న ఈ కళాశాల,మెరుగైన ఫలితాలతో ప్రత్యేక గుర్తింపు పొందింది. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో సీనియర్ ఇంటర్ (ఎంపీసీ) విభాగంలో మొదటి స్థానంలో డి,నజీన 964/1000 మార్కులు సాధించి కళాశాల ప్రతిష్ఠను పెంచగా సీనియర్( బైపీసీ) విభాగంలో మొదటి స్థానంలోఎం .లక్ష్మీ సులేఖ 970/1000 మార్కులతో ప్రతిభా చాటింది. సీనియర్ (సిఈసి) విభాగంలో మొదటి స్థానంలో బి.త్రివేణి 930/1000 మార్కులతో ప్రతిభ చాటింది. జూనియర్ (ఎంపీసీ) విభాగంలో సిహెచ్. హాసిని 466/470 మార్కులు సాధించి మెరిసింది.అలాగే జూనియర్ ( ఎంపీసీ) విభాగంలో రెండవ స్థానంస్.పల్లవి 465/470 మార్పులు సాధించి సత్తా చాటారు. జూనియర్ ( బైపీసీ) విభాగంలో మొదటి స్థానంలో ర్.నాగమల్లేసేరి 446/455 మార్కుల సాధించగా ద్వితీయ స్థానంలోఎం.వరలక్ష్మి 443/455 మార్కులు సాధించి సత్తా చాటారు.. అలాగే జూనియర్ (సిఈసి) విభాగంలో మొదటి స్థానంలో స్.నీలిమ

**469/500. మార్కుల సాధించీ ప్రతిభచాటింది .**

ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీలను కళాశాల చైర్మన్ కే . అంకమ్మరావు (ఏఓ) పి .బాలు నాయక్ అభినందించారు. విద్యార్థుల కృషి,అధ్యాపకుల అంకితభావం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మెరుగైన ఫలితాలు సాధించాలని



ఆకాంక్షించారు. స్థానికులు,తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యాన్ని, అధ్యాపకులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కే . అంకమ్మరావు (ఏఓ) పి .బాలు నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల కృషి,అధ్యాపకుల మార్గదర్శకత, తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లే ఈ స్థాయి ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.ఆహ్లాదకరమైన విద్యా వాతావరణంలో సమర్థవంతమైన బోధనతో పాటు అధ్యాపకుల ప్రత్యేక శిక్షణతోనే ఈ విజయాలు సాధ్యమయ్యాయనీ. చైర్మన్ కే . అంకమ్మరావు (ఏఓ) పి .బాలు నాయక్ అన్నారు....ఈ సందర్భంగా సత్తా చాటిన విద్యార్థులు కె .అంకమ్మరావు పి .బాలు నాయక్ క్రమశిక్షణతో ఉపాధ్యాయినీల ఉపాధ్యాయుల సాధనతో తల్లిదండ్రుల ఆశీస్సులతో ఈ విజయాలు సాధించామని విద్యార్థులు చైర్మన్ కే . అంకమ్మరావు (ఏఓ) పి .బాలు నాయక్ ఉపాధ్యాయునీలకి తల్లిదండ్రులకి కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా ఉద్యోగుల పట్ల కీచకుడిగా మారిన ఉన్నతాధికారి చర్యలు తీసుకోవాలి:ఎస్ నాగేంద్ర కుమార్

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి

ఆ అధికారి ఎక్కడ పని చేసినా అవినీతి

ఆదర్శ మున్సిపాలిటీలో అవినీతి తిమింగలం కీచకుడు

హోంమంత్రి జోక్యం చేసుకోవాలి




**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** అనంతపురం జిల్లా తాడిపత్రి మున్సిపాలిటీలో మహిళా ఉద్యోగులపై జరుగుతున్న లైంగిక వేధింపుల ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్న నేపథ్యంలో, అనంతపురంలోని మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఒక అధికారి మహిళా ఉద్యోగులపై అసభ్య ప్రవర్తన, ఫోన్ ద్వారా వేధింపులు, సాయంత్రం తర్వాత సమావేశాల పేరుతో పిలిపించడం, ఒంటరిగా ఉన్నప్పుడు అనుచితంగా ప్రవర్తించడం వంటి తీవ్రమైన ఆరోపణలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. పలువురు బాధితులు ఉన్నప్పటికీ అధికార యంత్రాంగం నుంచి వస్తున్న ఒత్తిడి, బెదిరింపుల కారణంగా వారు బయటకు రావడానికి భయపడుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ఘోర ఘటనలు వరుసగా బయటపడుతున్నప్పటికీ ప్రభుత్వం, ఉన్నతాధికారులు మౌనం పాటించడం కేవలం నిర్లక్ష్యం కాదు --- నేరస్తులకు రాజకీయ రక్షణ కల్పించడమేనని సిఐటియు తీవ్రంగా విమర్శించింది. మహిళల భద్రతపై పెద్ద ఎత్తున ప్రకటనలు చేసే ప్రభుత్వం, వాస్తవ ఘటనల్లో మాత్రం బాధితులను రక్షించడంలో పూర్తిగా విఫలమైందని, లైంగిక వేధింపుల వంటి తీవ్రమైన నేరాలను 'దుప్పటి పంచాయితీలు' పేరుతో కప్పిపుచ్చడం అంటే న్యాయాన్ని చంపేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది మహిళల గౌరవంపై ప్రత్యక్ష దాడి అని పేర్కొంది. మున్సిపాలిటీలో ఒక రిటైర్డ్ కాంట్రాక్ట్ ఉద్యోగి అన్ని వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ, ఆర్థిక లావాదేవీలను ప్రభావితం చేస్తూ అధికార వ్యవస్థను పూర్తిగా పాడుచేస్తున్నాడనే ఆరోపణలు తీవ్రంగా ఉన్నాయని సిఐటియు పేర్కొంది. ఈ వ్యవస్థ వెనుక ఉన్న రాజకీయ ఆశ్రయం బయటపడకపోతే నిజాలు వెలుగులోకి రావని స్పష్టం చేసింది. ప్రధాన పత్రికలలో "రారాజులు, కామాంధులు ఎదురేలేదు" అంటూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం జరుగుతుండగా, వాస్తవంగా మహిళా ఉద్యోగులను బెదిరించి నోరు మూయించే పరిస్థితి నెలకొనడం ఈ ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొంది. "ఆదర్శ మున్సిపాలిటీ" అనే పేరు ఇప్పుడు అవినీతి, దౌర్జన్యాలు, మహిళలపై ఒత్తిడికి కప్పు కప్పే ముసుగుగా మారిపోయిందని తీవ్రంగా విమర్శించింది. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారిని వెంటనే సస్పెండ్ చేయడమే కాకుండా అరెస్ట్ చేసి, హైకోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరపాలని, బాధిత మహిళలకు పూర్తి రక్షణ కల్పించి వారి ఫిర్యాదులను గోప్యంగా స్వీకరించాలని, సంబంధిత అధికారి గతంలో పనిచేసిన అన్ని ప్రాంతాల్లో విచారణ జరపాలని, ఆరోపణలు నిర్ధారణైతే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుని శాశ్వతంగా సేవల నుంచి తొలగించాలని, అలాగే రిటైర్డ్ ఉద్యోగి పాత్ర మరియు అతనికి ఉన్న రాజకీయ మద్దతుపై కూడా సంపూర్ణ విచారణ జరపాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే, సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉగ్ర ఆందోళనలు, నిరసనలు చేపట్టి ప్రభుత్వాన్ని మోకాళ్లపై కూర్చోబెట్టే వరకు పోరాటాన్ని ఆపబోమని ఘాటుగా హెచ్చరించింది. మహిళల గౌరవం, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని తేల్చి చెప్పింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎం. నాగమణి, గోపాల్, ఎటిఎం నాగరాజ్, ముత్తు, తిరుమలేష్, ఎర్రి స్వామి, లక్ష్మీ నరసమ్మ , నాగేంద్ర, శ్రీనివాసులు, ఆజాం భాష, గురుస్వామి, లక్ష్మీనరసమ్మ, నల్లప్ప,పరమేష్, గిరి, భీమేష్ తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్) శ్రీ నాగరాజు గారికి వినతి పత్రం సమర్పించి, వెంటనే చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# గ్రామాల్లో మద్యం ఏరులై పారుతోంది బెల్టు షాపులపై చర్యలు లేకపోతే ఉద్యమం తప్పదు..!!

సి.పి.ఐ (ఎం.ఎల్) బరేషన్ పార్టీ హెచ్చరిక...!!

**నందికొట్కూరు ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గం గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాలు విస్తరిస్తూ ప్రజల జీవన విధానాన్ని దెబ్బతీస్తున్న నేపథ్యంలో సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా బృందం నందికొట్కూరు తాలూకా బ్రాహ్మణ కొట్కూరు ఎస్సై మణికంఠని మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామాల్లో మద్యం ఏరులై పారుతుండటంతో సామాజిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు.బెల్టు షాపుల ద్వారా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని,వాటిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వైన్ షాపుల్లో18 సంవత్సరాల లోపు ఉన్న వారికి మద్యం విక్రయాలు జరగకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని పేర్కొన్నారు.మద్యం విపరీతంగా లభించడం వల్ల కుటుంబాల్లో భార్యాభర్తల మధ్య తగాదాలు పెరుగుతున్నాయని,గ్రామాల్లో రాత్రి వేళల్లో మద్యం మత్తులో కొందరు వ్యక్తులు గలాటాలు సృష్టిస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారని తెలిపారు.ప్రత్యేకంగా మహిళల భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ,రాత్రి సమయంలో మహిళలు బయటకు రావడానికి కూడా భయపడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.ఈ పరిస్థితిని అరికట్టేందుకు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని గ్రామాల్లోశాంతి భద్రతలను కాపాడాలని బ్రాహ్మణ కొట్టుకూర్ ఎస్సై మణికంఠని కోరారు.బెల్టు షాపులపై చర్యలు తీసుకోకపోతే సి.పి.ఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ఎస్.బీబీ.లక్ష్మీదేవి,ముత్తు జాబీ,నూర్జహాన్, మణికుమారి,తర్తూరు నవ్యసాని,అలాగే పార్టీ జిల్లా నాయకులు టి.



నరసింహులు,వేల్పుల.ఏసన్న,లింగాల. శ్రీనివాసులు, వడ్డే.శ్రీరాములు,ముచ్చుమర్రి మాజీ సర్పంచ్ శివన్న,తదితరులు పాల్గొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ మద్యం విక్రయాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకుని ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

# ఇంటర్ పరీక్షల్లో గురుకుల, ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ





**జి.మాడుగుల ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలో ఇంటర్ పరీక్షల్లో గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఉత్తీర్ణత శాతాల్లోనూ, అత్యుత్తమ మార్కుల్లోనూ మంచి ఫలితాలు సాధించారు. గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ద్వితీయ సంవత్సరంలో 99 శాతం ఫలితాలు వచ్చాయి. మొత్తం 147 మంది ప్రథమ సంవత్సర విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 144 మందిలో ఒకరు మాత్రమే ఉత్తీర్ణత పొందాడు. ఇంటర్ పరీక్షల్లో గురుకుల, ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ.మండలంలో ఇంటర్ పరీక్షల్లో గురుకుల కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఉత్తీర్ణత శాతాల్లోనూ, అత్యుత్తమ మార్కుల్లోనూ మంచి ఫలితాలు సాధించారు. గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ద్వితీయ సంవత్సరంలో 99 శాతం ఫలితాలు వచ్చాయి. మొత్తం 147 మంది ప్రథమ సంవత్సర విద్యార్థులందరూ ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 144 మందిలో ఒకరు మాత్రమే ఉత్తీర్ణత సాధించాడు. ప్రథమ సంవత్సరంలో గొల్లూరి సురేష్ 479 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు. సారే. మోద విష్ణు 478 మార్కులు, బద్నాయని అఖిల్ 451 మార్కులు సాధించి తదుపరి స్థానాల్లో నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ విద్యార్థి సడబోయిన కొండబాబు 962 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచాడు. మర్రి అబేర్ 953, మాతే రాధాకృష్ణ 884 మార్కులు సాధించారు అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 95 శాతం, ద్వితీయ సంవత్సరంలో 92 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ కళాశాలలో బైపీసీ విద్యార్థిని చల్లంగి తనుశ్రీ 871 మార్కులు సాధించి టాపర్గా నిలిచింది. కపిరి ఉదయ్ శ్రీ 869 మార్కులు, బొర్రా ధరణి 858 మార్కులు సాధించి మెరుగైన ఫలితాలు సాధించారు. విద్యార్థుల ప్రతిభను గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పారయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గౌరీ ప్రసాద్ మరియు సిబ్బంది అభినందించారు.థమ సంవత్సరంలో గొల్లూరి సురేష్ 479 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు. సారే. మోద విష్ణు 478 మార్కులు, బద్నాయని అఖిల్ 451 మార్కులు సాధించి తదుపరి స్థానాల్లో నిలిచారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీ విద్యార్థి సడబోయిన కొండబాబు 962 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచాడు. మర్రి అబేర్ 953, మాతే రాధాకృష్ణ 884 మార్కులు సాధించారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 95 శాతం, ద్వితీయ సంవత్సరంలో 92 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ కళాశాలలో బైపీసీ విద్యార్థిని చల్లంగి తనుశ్రీ 871 మార్కులు సాధించి టాపర్గా నిలిచింది. కపిరి ఉదయ్ శ్రీ 869 మార్కులు, బొర్రా ధరణి 858 మార్కులు సాధించి మెరుగైన ఫలితాలు సాధించారు. విద్యార్థుల ప్రతిభను గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ పారయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గౌరీ ప్రసాద్ మరియు సిబ్బంది అభినందించారు.

## శ్రీ గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థుల విజయభేరి



**యర్రగొండపాలెం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** బుధవారం రోజు ఉదయం వెలువడినటువంటి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షా ఫలితాలలో శ్రీ గౌతమీ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ డంకా మోగించారు. ప్రథమ సంవత్సరం ఫలితాల నందు ఎంపీసీ గ్రూప్ 470 మార్కులకు గాను 459 మార్కుల తో దూదేకుల నాగూర్ బి, 452 మార్కులతో దాసరి రోజా ప్రియా, బైపీసీ గ్రూపు నందు 455 మార్కులకు గాను 443 మార్కులతో షేక్ కతీజ టౌన్ ద్వితీయ రాంక్, సీఈసీ గ్రూపు నందు 500 మార్పులకు కాను 468 మార్కులతో ఆవుల రంగ లక్ష్మి టౌన్ ద్వితీయ రాంక్ సాధించడం జరిగినది. ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల నందు ఎంపీసీ గ్రూపులో వెయ్యి మార్కుల గానం 972 మార్కులతో తానం నరేంద్ర అనే విద్యార్థి టౌన్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాడు. బైపీసీ విభాగం నందు 942 మార్కులతో ఊయల నందిని, సీఈసీ గ్రూప్ నందు 923 మార్కులతో నాగేశ్వరి అనే విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. తెలుగు సబ్జెక్టు నందు 100కి 100మార్కులు, కామర్స్ సబ్జెక్ట్ నందు 100 కి 100 మార్కులు ఫిజిక్స్ సబ్జెక్ట్ నందు 85 కి 85 మార్కులు కెమిస్ట్రీ సబ్జెక్ట్ నందు 85 కి 85 మార్కులు సాధించారు. మెరిట్ సాధించిన విద్యార్థులు అందరూ కూడా 10వ తరగతి పదవ తరగతిలో సాధారణ విద్యార్థులు గా ఉండి ఈరోజు ఇంటర్మీడియట్ విద్యలో మెరిట్ విద్యార్థులుగా ఉండడం చాలా గొప్ప విషయం. వీరిని శ్రీ గౌతమి విద్యా సంస్థల చైర్మన్ కనుమర్ల గుం డారెడ్డి , ప్రిన్సిపల్ గుంటక త్రిపురారెడ్డి, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ రవిబాబు, తల్లిదండ్రులు అభినందించారు. మెరిట్ సాధించిన విద్యార్థులతో మిఠాయిలు పంచి అభినందించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన అచ్చే ఆర్ఎస్ఎస్ ప్రవల్లిక

981/1000 మార్కులు రావడంతో పలువురు అభినందనలు వెల్లువ




**ఏలేశ్వరం,ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో అచ్చే ఆర్ఎస్ఎస్ ప్రవల్లిక 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించి విశేష అత్యుత్తమ ప్రతిభ చూపింది.ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామానికి చెందిన ప్రవల్లిక సాధారణ కుటుంబానికి చెందిన అచ్చే వీరబాబు కుమార్తె.ప్రస్తుతం ఆమె కాకినాడలోని శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్లో ఐపిఎల్ క్యాంపస్ లో చదువుతోంది.ఇంతకు ముందు పదో తరగతిలో కూడా సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ స్థానాన్ని సాధించి తన ప్రతిభను చాటుకుంది.ఇంటర్లో కూడా అత్యుత్తమ మార్కులు సాధించడంతో గ్రామ ప్రజలు,నాయకులు,తల్లిదండ్రులు ఆమెను అభినందించారు.ప్రవల్లిక భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలువురు ఆకాంక్షించారు.

## నేడు తుగ్గలి మండలంలో ఎమ్మెల్యే కే శ్యాంబాబు పర్యటన

పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే పర్యటన విజయవంతం చేయాలి

టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు



**తుగ్గలి ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** నేడు తుగ్గలి మండల పరిధిలోని చెరువు తండా గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనునట్లు టిడిపి మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. అందుకు టిడిపి నాయకులు కార్యకర్తలు బూత్ కన్వీనర్లు మరియు అధికారులు పాల్గొని ఎమ్మెల్యే పర్యటన ను విజయవంతం చేయాలని వారు తెలిపారు.

## సామాన్య ప్రజల వరదాయిని'అన్న క్యాంటీన్'

జిల్లా కలెక్టర్ విజయ సునీత.



**యర్రగొండపాలెం, ఆర్ సి ఇంచార్జ్) ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** అన్నా క్యాంటీన్లు సామాన్య ప్రజల పాలిట వరమని మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత అన్నారు.బుధవారం నాడు యర్రగొండపాలెం పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ సునీత,కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్సన్ బాబు పాల్గొని ప్రారంభోతసావా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం పేద ప్రజలకు వరమని అన్నారు.ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 62 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. క్యాంటీన్ల నిర్వహకులు శుభ్రత,నాణ్యతను పాటించాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 8.89 కోట్ల మంది అన్నా క్యాంటీన్లలో భోజనం చేస్తున్నట్లు తెలిపారు.అన్నా క్యాంటీన్లో భోజనం చేసే ప్రజలు వారి అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు.అదేవిధంగా ఈ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అనంతరం ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లా కలను నెరవేర్చాడని,త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టును సైతం పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసుల కలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు.అనంతరం కనిగిరి శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కేవలం 5రూపాయలకే రుచికరమైన పోషకాహారం అందించడంలో ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ హర్షనీయం అన్నారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్ లోనే సహపంక్తి భోజనం గావించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్,ఎర్రగొండపాలెం తాసిల్దార్ మంజునాథరెడ్డి,ఎంపీడీవో శ్రీనివాసులు,నియోజకవర్గ కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గణన సిబ్బందికి శిక్షణ పూర్తి

మే నుంచి ఇంటి గణన ప్రారంభం



**జి.మాడుగుల, ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** జనగణన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు తొలి విడత గణన సిబ్బంది (ఎన్యూమరేటర్లు, పర్యవేక్షకులు)కు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తయినట్లు తహసిల్దార్ రాజ్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణలో గణన విధానం, వివరాల సేకరణ, ఆన్లైన్ నమోదు తదితర అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. మే 1 నుంచి 30వ తేదీ వరకు ఇంటింటి గణన చేపట్టనున్నారు. ఈ క్రమంలో ప్రతి ఇంటి వివరాలను సేకరించి నమోదు చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్) అవకాశం కూడా ప్రజలకు కల్పించారు. ప్రజలు స్వయంగా తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్తో పాటు ఫీల్డ్ ట్రైనర్లు శెట్టి రామకృష్ణ, రీమలి రాధాకృష్ణ మాస్టర్స్ పాల్గొన్నారు.

## పెద్దనాపల్లిలో బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి





**ఏలేశ్వరం, ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరిస్తూ మండల విద్యాశాఖాధికారులు బి అబ్బాయి, కె వరలక్ష్మిల ఆధ్వర్యంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి ముఖ్య అతిథిగా బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు,ఉచిత పుస్తకాలు,యూనిఫారాలు,మధ్యాహ్న భోజన పథకం వంటి సదుపాయాలపై తల్లిదండ్రులకు వివరించారు."మన ప్రభుత్వ పాఠశాలలే మన పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తాయి" అనే నినాదంతో గ్రామంలో ప్రచారం నిర్వహించారు.2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభమైన నేపథ్యంలో తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు."మన ఊరి బడిని కాపాడుకుందాం" అనే సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి స్వయంగా పాల్గొని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి మద్దతు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో యర్రవరం శ్రీ సూర్య విద్యాసంస్థల హవా

మెట్ట ప్రాంతంలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్న సంస్థ

466 మార్కులతో వరుసగా ఐదో సారి ప్రథమ స్థానం



**ఏలేశ్వరం, ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం యర్రవరంలో గల శ్రీ సూర్య జూనియర్ కళాశాల ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో తన ప్రతిభను మరోసారి చాటుకుంది. వరుసగా ఐదోసారి ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఉత్తమ ఫలితాలు సాధించి మెట్ట ప్రాంతంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి సమెట్ల నవ్యశ్రీ ప్రథమ స్థానంలో నిలిచారు. నెమాల 463 మార్కులు, గంధంశెట్టి మణికుమారి 461 మార్కులు, పెంటకోట అనిల్ 460 మార్కులు, శరకణం వెంకటేశ్ ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బైపీసీ విభాగంలో 455 మార్కులకు గాను ఉజ్జి మానస సత్యశ్రీ 446 మార్కులతో సత్తా చాటారు. తరుణ్ ద్వితీయ స్థానంలో నిలవగా, తోట అశ్విని 444 మార్కులతో కడప లక్ష్మీ అశ్వితతో కలిసి రెండో స్థానాన్ని సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో షేక్ వహీదా 983 మార్కులతో ప్రథమ స్థానం, గడ్డం జస్వంత్ కార్తీక్ 982 మార్కులతో ద్వితీయ స్థానం, దేవకి అఖిల్ 981 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. బైపీసీ విభాగంలో నడింపల్లి జాస్మిన్ ప్రియా 966 మార్కులు, పూడి లోకేశ్వరి 965 మార్కులు, అర్జ ప్రియాంక 962 మార్కులు సాధించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కొలిమల్ల వీర వెంకట సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఎలమంచిలి శేఖర్,అధ్యాపక బృందం శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరంలో సత్తా చాటిన ఎస్వీఎస్ విద్యార్థులు

ముద్రగడ జ్యోత్స్నకు 466/470 మార్కులు

అభినందించిన వైసీపీ నేతలు ముద్రగడ పద్మనాభం,గిరిబాబు

తొలి ఏడాదే జిల్లాలో మొదటి స్థానం సాధించిన సంస్థ



**కిర్లంపూడి, ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్మీడియట్ బోర్డ్ బుధవారం విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో ప్రత్తిపాడుకు చెందిన ఎస్వీఎస్ కళాశాల మొదటి సంవత్సర విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడంతో వైసీపీ పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు వైసిపి ఇంచార్జి ముద్రగడ గిరిబాబు అభినందించారు.ముద్రగడ సమీప బంధువు ముద్రగడ రఘు తనయ జ్యోత్స్నకు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం రావడంతో పాటు రాష్ట్రంలో రెండో స్థానం రావడంతో జ్యోత్స్నను అభినందించి ముద్రగడ పద్మనాభం,ముద్రగడ గిరిబాబు శుభాకాంక్షలు తెలిపారు.బావిశెట్టి కొండలరావు సారథ్యంలో కరస్పాండెంట్ బావిశెట్టి శ్వేత,బావిశెట్టి వెంకటరమణలు గత ఏడాది స్థాపించిన ఎస్వీఎస్ కళాశాల కళాశాల నుండి 50 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 48 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరమే 98% శాతం ఉత్తీర్ణత పొందడం పట్ల విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ బావిశెట్టి శ్వేత అభినందించారు.తమ పాఠశాల నుండి ముద్రగడ జ్యోత్స్నకు 470కి 466 మార్కులు సాధించి కాకినాడ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఆమె తెలిపారు.465 మార్కులతో కె రాజేష్,464 మార్కులతో కె వీర రాఘవ,464 మార్కులతో జి షిరివర్షిణి మూడో స్థానంలో నిలువుగా బైపిసి విభాగంలో వి సత్యశ్రీ 444 మార్కులతో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించారని చెప్పారు.ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కళాశాల ఉపాధ్యాయులతో పాటు ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## గ్రామీణ విద్యార్థుల విజయగాథ.. గోకవరం కళాశాల మరోసారి సత్తా








**గోకవరం, ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం ఆంధ్రప్రదేశ్‌లో విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో గోకవరం ప్రాంతానికి చెందిన శ్రీ దాసరి తమ్మన్న దొర ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటారు. గ్రామీణ నేపథ్యంలో చదువుకుంటూ ఉన్నత లక్ష్యాలను సాధించగలమనే విషయాన్ని ఈ ఫలితాలు స్పష్టంగా వెల్లడించాయి. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం.పి.హెచ్.డబ్ల్యు గ్రూప్‌కు చెందిన కొత్తపల్లి శైలజ 1000 మార్కులకు 942 మార్కులు సాధించి కళాశాల గర్వకారణంగా నిలిచింది. అలాగే ప్రథమ సంవత్సరం ఎం.ఎల్.టి గ్రూప్ విద్యార్థిని మచ్చా సరిత 500కు 454 మార్కులు, ఎం.పి.హెచ్.డబ్ల్యు గ్రూప్‌కు చెందిన బండి స్రవంతి 500కు 452 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచినట్లు కళాశాల కరస్పాండెంట్ డా. పి.వి.వి. ప్రసాద్ తెలిపారు.విద్యార్థుల విజయాన్ని అభినందించిన ప్రిన్సిపాల్ ఆర్. అబ్బులు, కృషి, పట్టుదలతో చదివితే ఎలాంటి లక్ష్యాలనైనా సాధించవచ్చని అన్నారు. గత 26 సంవత్సరాలుగా ఈ కళాశాల స్థిరమైన ఉత్తమ ఫలితాలు సాధిస్తూ, అధిక ఉత్తీర్ణత శాతంతో గోకవరం మండలంలో అగ్రస్థానంలో నిలుస్తోందని పేర్కొన్నారు. ఈ విజయాల్లో భాగస్వాములైన అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యార్థులను కేవీఎస్ విద్యాసంస్థల యాజమాన్యం అభినందించింది. గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందిస్తే విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటగలరని ఈ ఫలితాలు మరోసారి నిరూపించాయి.

## భక్తి, సంప్రదాయాల కలయికగా గంగాలమ్మ జాతర ప్రారంభం



**గోకవరం, ఏప్రిల్ 16:(అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం--రాజమండ్రి ప్రధాన మార్గంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ గంగాలమ్మ అమ్మవారి ఆలయంలో జరగనున్న జాతర మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. భక్తి పరవశంతో పాటు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ జాతర ఈనెల 19వ తేదీ ఆదివారం నుంచి ప్రారంభమై 21వ తేదీ మంగళవారం వరకు మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించనున్నారు. జాతర సందర్భంగా ప్రతి రోజు ఆలయ ప్రాంగణంలో సాంప్రదాయ గరగల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ ఉత్సవాలు స్థానిక ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల భక్తులను ఆకర్షించనున్నాయి. జాతరలో భాగంగా 21వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటల నుండి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కమిటీ సభ్యులు శివరామకృష్ణ, చక్రరావు, పాండు, శ్రీనివాసరావు, చిట్టిబాబు విజ్ఞప్తి చేశారు. ఈ జాతర భక్తి, ఐక్యత, గ్రామీణ సంప్రదాయాల సమ్మేళనంగా నిలుస్తూ, ప్రాంతీయ సంస్కృతిని ప్రతిబింబించనుంది.

## టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడిగానియమితులైనఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ... శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ అత్యున్నత విభాగమైన పొలిట్ బ్యూరోలోకి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి ఇద్దరికి అవకాశం రాగా అందులో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను అధిష్టానం నియమించింది. టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబరాలు నిర్వహించి జ్యోతుల నెహ్రూ ను పూలమాలలతోనూ సాలువా లతోను, పూల బుకేల తోనూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన సీనియార్టీ కి దక్కిన గౌరవం అని ఈ సందర్భంగా టిడిపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, కుంచే రాజా, భూపాలపట్నం ప్రసాద్, జాస్తి వసంత్, రేఖ బుల్లి రాజు, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, బొల్లం రెడ్డి రామకృష్ణ, యర్రంశెట్టి బాబ్జి, కంచిమర్తి రాఘవ, యల్లమిల్లి సీఎం, మహిళా శక్తి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ చిన్నారులు వైపాలెం మెయిన్ స్కూల్లో ఘన స్వాగతం పలికిన మండల విద్యాశాఖ అధికారులు



**యర్రగొండపాలెం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని ఎంపీపీఎస్ వైపాలెం మెయిన్ స్కూల్లో బుధవారం అంగన్వాడీ విద్యార్థులకు బడిబాట లో భాగంగా ఘన స్వాగత కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పూలదండలు, బెలూన్లు, చప్పట్లతో చిన్నారులను ఆహ్వానించి ఆనందోత్సాహాల మధ్య పాఠశాలలోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అంగన్వాడీ చిన్నారులు ప్రత్యేక స్నాతకోత్సవ దుస్తుల్లో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు. వారి అందమైన వేషధారణ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓలు ఆంజనేయులు, మల్లు నాయక్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య ప్రతి చిన్నారి భవిష్యత్తుకు బలమైన పునాది అని తెలిపారు. అంగన్వాడీ నుండి పాఠశాలలో చేరే పిల్లలకు ఇలాంటి ఆత్మీయ స్వాగతం ఇవ్వడం ద్వారా వారికి పాఠశాలపై ఆసక్తి పెరుగుతుందని చెప్పారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను సమయానికి పాఠశాలలో చేర్పించి విద్యాభివృద్ధికి సహకరించాలని కోరారు. గత ఏడాది కన్నా ఎక్కువగా విద్యార్థులు చేరేవిధంగా అందరూ ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, ఆంజనేయులు, మల్లు నాయక్, అంగన్వాడీ సూపర్వైజర్ విజయ లక్ష్మీ, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, రత్తయ్య, తిరుపతి నాయక్, హెబ్సీ, మెరికుమారి,శ్రీనివాస్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ పద్మావతి, రేణుక,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని చిన్నారులను అభినందించారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.

## గ్రామీణ ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్ల ఏర్పాటు పేద ప్రజలకు వరం

జిల్లా కలెక్టర్ విజయ సునీత వెల్లడి

పేదల పక్షాన కూటమి ప్రభుత్వం -- ప్రతి ఒక్కరి ఆకలి తీర్చే దిశగా మరో ముందడుగు!

టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు


కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి





**యర్రగొండపాలెం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ ప్రాంతాల్లో అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం పేద ప్రజలకు వరమని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత అన్నారు. బుధవారం యర్రగొండపాలెం లో నూతన అన్నా క్యాంటీన్ ను ఎర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి లతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 62 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. క్యాంటీన్ల నిర్వహకులు శుభ్రత, నాణ్యతను పాటించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 8. 89 కోట్ల మంది అన్నా క్యాంటీన్లలో భోజనం చేసినట్లు వివరించారు. అన్నా క్యాంటీన్లో భోజనం చేసే ప్రజలు వారి అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా ఈ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.యర్రగొండపాలెం తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లా కల ను నెరవేర్చాడన్నారు. త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టును సైతం పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసుల కలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం ముందుకు వెళు తుందని తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గారు మాట్లాడుతూ రూ.5లకే రుచికరమైన, పోషకాహారం అందించడం ప్రభుత్వం పేదల పట్ల ఉన్న నిజమైన నిబద్ధతకు నిదర్శనం. ఈ క్యాంటీన్లు పేదలకు ఎంతో ఉపశమనం కలిగిస్తున్నాయి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్, ఎర్రగొండపాలెం తాసిల్దార్ మంజునాథరెడ్డి,ఎంపీడీవో శ్రీనివాసులు,టీడీపీ, జనసేన మరియు బీజేపీ కూటమి నాయకులు,కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అన్నార్తుల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్... జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్డులో పంచాయతీరాజ్ అధిక గృహం వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ బుధవారం జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు 600 మందికి ఐదు రూపాయల భోజనం టికెట్స్ తీసుకుని వచ్చిన వారందరికీ భోజనం అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అన్న నందమూరి తారకరామారావు నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు పేదల ఆకలి తీర్చేందుకు తెలుగుదేశం పార్టీ పనిచేస్తుంది అని నిరూపించారని కూడు గుడ్డ నీడ నినాదంతో టిడిపిని ప్రారంభించుకున్నామని 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ఐదు రూపాయలకే టిఫిను భోజనం, ఇలా మూడు పూటలా అందించేందుకు అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తే తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వాటిని రద్దు చేయడం జరిగిందని అప్పుడు జగ్గంపేటలో టిడిపి నాయకులు కార్యకర్తలు సహకారంతో ఐదు సంవత్సరాల పాటు ప్రతి సోమవారం 500 మందికి ఉచిత భోజనం నిర్వహించామని ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు జగ్గంపేటకు అన్నా క్యాంటీన్ మంజూరు చేయటంతో పేదల ఐదు రూపాయలకే భోజనం దొరుకుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్ ఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, కందుల చిట్టిబాబు,జీను మణిబాబు, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, బస్వా వీరబాబు, కోర్పు సాయి తేజ, గెద్దాడ సత్యవేణి, పైడిపాల సూరిబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, దాసరి తమన్న దొర, గాజింగం సత్తిబాబు, తోట రవి, కుంచే రాజా, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, జాస్తి వసంత్, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, ఉప్పలపాటి బుల్లెబ్బు, కుంచె తాతాజీ, పోలినాటి ధర్మానందకుమారి, కోట సత్యవతి, నకిరెడ్డి సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన అల్లాడ సురేష్ గారు, సుతాపల్లి శ్రీకాంత్ శ్రావణ్ గారు, వెలగా జగనాథ్



**ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** కలిసి క్రీడలను ప్రోత్సహించే ఉద్దేశంతో రూ.10,000 విలువైన స్పోర్ట్స్ కిట్స్‌ను క్యాంప్‌కు అందజేశారు. వారి ఈ సహకారం చిన్నారులకు మరింత ఉత్సాహాన్ని కలిగించిందని నిర్వాహకులు తెలిపారు. క్యాంప్‌లో పాల్గొనే వారికి ప్రతిరోజూ పోషకాహారం అందించబడుతుంది. ఇందులో గుడ్లు, పళ్ళు, బిస్కెట్లు, కేక్స్, రాగి మాల్ట్ వంటి ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు ఉంటాయి. క్యాంప్ ముగిసిన అనంతరం పాల్గొన్న వారికి సర్టిఫికేట్లు కూడా ప్రదానం చేయబడతాయి. నర్సీపట్నం పట్టణంలో నేషనల్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ (ఇండోర్ ఀ ఔట్‌డోర్ గేమ్స్) ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభమై, మే 31 వరకు మొత్తం 45 రోజుల పాటు నిర్వహించబడుతుంది. ఈ క్యాంప్‌కు వేదికగా నర్సీపట్నం గ్యాస్ ఆఫీసు వెనుక గవర వీధిలో ఉన్న ప్రాంగణం ఎంపిక చేయబడింది. ఈ కార్యక్రమంలో పిల్లలు మరియు యువతకు వివిధ క్రీడల్లో ప్రొఫెషనల్ శిక్షణ అందించబడుతుంది. ఈ క్యాంప్‌లో కరాటే, యోగా, చెస్, ఉషూ, క్యారమ్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, కర్రసాము, నాన్‌చక్, డ్రాయింగ్, డాన్స్ (క్లాసికల్ ఀ వెస్ట్రన్) వంటి విభాగాల్లో శిక్షణ ఇవ్వబడుతుంది. అదనంగా మహిళలకు ప్రత్యేకంగా ఫిట్‌నెస్ మరియు వెయిట్ లాస్ శిక్షణ కూడా అందుబాటులో ఉంటుంది. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు మొత్తం 6 బ్యాచ్‌లలో శిక్షణ ఇవ్వబడుతుంది. ఈ శిక్షణను ప్రముఖ కోచ్ వేపాడ ప్రియాంక (వీఁజుు., చీఁూ, బ్లాక్ బెల్ట్) గారు మరియు ఇతర సీనియర్ మహిళా కోచ్‌లు అందించనున్నారు. ఈ సందర్భంగా ఈ క్యాంప్‌లో పాల్గొనదలచిన వారు 1 నుండి 3 క్రీడలను ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది. నమోదు వివరాల కోసం ఫోన్ నంబర్లు: 8125532279, 7382329353 ను సంప్రదించవచ్చు. అలాగే చీ= స్టేడియంలో కూడా నేరుగా నమోదు చేసుకోవచ్చు. ఈ సమ్మర్ క్యాంప్ ద్వారా పిల్లలు మరియు యువత తమ సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు, శారీరక మరియు మానసిక వికాసాన్ని సాధించవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## జగన్ మత్స్యకారుల కడుపుకొడితే.. చంద్రబాబు వారి బతుకుదెరువు అయ్యారు : ప్రత్తిపాటి

పోర్టులు, తీరప్రాంతాలను తన తాబేదార్లకు దోచిపెట్టినప్పుడు జగన్ కు మత్స్యకారుల జీవనోపాధి కనిపించలేదా?

జీవో 217 తో మత్స్యకారుల కడుపుకొట్టినప్పుడు జగన్ కు వారి బతుకుదెరువు గుర్తురాలేదా?

మత్స్యకార బీమా, డీజిల్ రాయితీ. వేట నిషేధ భృతి, వేట సామర్థ్యం పెంపునకు మంగళం పాడిన ఘనుడు జగన్



**చిలకలూరిపేట ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** "అవినీతి.. దౌర్జన్యం..దోపిడీలకు పాల్పడి జైలుపాలైన వైసీపీనేతల్ని పరామర్శించే జగన్..అలవాటులో పొరపాటుగా మత్స్యకారుల వద్దకు వెళ్లినట్టున్నాడు. ఆయన ప్యాలెస్ లలో ఉండటమే రాష్ట్రానికి శ్రేయస్కరం.. ప్రజలకు సంతోషకరం. అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారుల కష్టార్జితాన్ని, ఫిష్ మార్ట్ ల పేరుతో వైసీపీ కార్యకర్తలకు దోచిపెట్టిన జగన్.. నేడు మత్స్యకారుల సంక్షేమంపై మొసలి కన్నీరు కారుస్తున్నాడు. రాష్ట్రంలోని పోర్టులను తన తాబేదార్లకు, తీరప్రాంతాన్ని తన పార్టీ నాయకులకు ధారాదత్తం చేసినప్పుడు జగన్ కు మత్స్యకారుల ఉపాధి గుర్తురాలేదా? మత్స్యకారుల కడుపుకొట్టేలా, వారికి జీవనోపాధి లేకుండా జీవో ఎం.ఎస్- 217 తన ప్రభుత్వంలో విడుదల చేసినప్పుడు జగన్ కు వారి బతుకు దెరువు కనిపించలేదా? అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారులపై పగబట్టిన జగన్.. నేడు వారికి అండగా నిలుస్తున్నట్టు రాజకీయ రంగులు మారుస్తున్నాడు. గతంలో జగనన్నతోడు.. మత్స్యకార భరోసా పేరిట జాలర్లను నమ్మకమనే వలలో బంధించి, మోసం, వంచన అనే చేపల్ని వారికి బహుమతిగా అందించిన ఘరానా మోసగాడు జగన్. ఎన్ని కట్టుకథలు చెప్పినా.. ఎన్ని వేషాలు వేసినా.. జగన్ మనసునిండా మత్స్యకారులపై నిలువెల్లా విద్వేషమే ఉంటుందనేది ఎప్పటికీ కాదనలేని పచ్చి నిజం.

**ఆది నుంచి మత్స్యకారులకు అండగా నిలిచింది చంద్రబాబే**

మత్స్యకారులకు ఆదినుంచి అండగా నిలిచి, వారికి అన్నివేళల్లో రక్షకుడిగా నిలిచింది చంద్రబాబే. బీమా, ఉపాధి కల్పన, డీజిల్ రాయితీ, ఫిషింగ్ జెట్టీల నిర్మాణం, వేట సామర్థ్యం పెంపు, జీపీఎస్ పరికరాలు అందచేతతో మత్స్యకారుల జీవనోపాధి మార్గాలు పెంచింది టీడీపీ ప్రభుత్వమే. కాకినాడ, మచిలీపట్నం హార్బర్ల అభివృద్ధితో వారి జీవనోపాధికి భరోసా కల్పించింది చంద్రబాబు. ఫిషరీస్ ఎగుమతుల ప్రోత్సాహానికి కోల్డ్ చెయిన్ వ్యవస్థ, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుది. వేట నిషేధ సమయంలో నిత్యావసరాలు, బియ్యం అందించి మత్స్యకార కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు చంద్రబాబు. ప్రకృతి విపత్తులు, తుపాన్లను ముందే పసిగట్టి, జాగ్రత్తపడేలా సాంకేతిక పరిజ్ఞానంతో వారి జీవితాలకు భద్రత కల్పించడం ద్వారా అసలైన బతుకుదెరువు అందించిన చంద్రబాబు.., మత్స్యకారులకు నిజమైన రక్షకుడు అయ్యాడు ." అని మాజీమంత్రి ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో అద్భుత ఫలితాలు విద్యార్థినీలకు అభినందనలు









కస్తూరిబా చైర్మన్ బెస్తపద్మావతి



**తుగ్గలి ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థినీలు అద్భుత ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ షాహిన్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మొత్తం ఉత్తీర్ణత శాతం గణనీయంగా నమోదైందని ఆమె పేర్కొన్నారు. మొదటి సంవత్సరం (ఫస్ట్ ఇయర్)లో 85 శాతం, ద్వితీయ సంవత్సరం (సెకండ్ ఇయర్)లో 97 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషమని తెలిపారు. ఇది విద్యార్థినీల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం ఫలితమని అన్నారు. ఫస్ట్ ఇయర్‌లో బి. మైత్రి 424 మార్కులతో ప్రతిభ కనబరిచగా, సెకండ్ ఇయర్‌లో ఎం. హరిత, వి. సంకీర్తన 975 మార్కులతో కాలేజీ టాపర్లుగా నిలిచి విద్యాలయానికి గర్వకారణమయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం చైర్మన్ బెస్త పద్మావతి కాలేజీ ఫస్ట్ వచ్చిన విద్యార్థినీలను ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి కృషి ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మెరుగైన ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ షాహిన్ మాట్లాడుతూ విద్యార్థినీలు ఇలాగే కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయ సిబ్బంది కృషిని కొనియాడారు. కేజీవీబీ సిబ్బంది విద్యార్థినీలకు మరియు వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అఖండ భూమి

గురువారం 16-04-2026

# లోకేశ్ సారథ్యంలోని తెలుగుదేశం 3.0 వెర్షన్.. భవిష్యత్ లో రాజకీయ పార్టీల నిర్మాణ తీరును మార్చే గొప్ప క్రియేషన్ కానుంది : ప్రత్తిపాటి

చంద్రబాబు అనుభవం దారి చూపితే.. లోకేశ్ ఆలోచనలు పార్టీలో, ప్రభుత్వంలో పారదర్శకత..వేగం పెంచుతాయి

టీడీపీ నూతన కమిటీల కూర్పులో సామాజిక న్యాయం, మహిళా ప్రాతినిధ్యానికి ప్రాధాన్యత

పార్టీకి యువరక్తం ఎక్కించిన లోకేశ్.... ఆదినుంచి అండగా ఉన్న అనుభవాన్ని టీడీపీకి బలమైన ఆదరువుగా నిలిపాడు

చంద్రబాబు విజన్ 2047 లక్ష్యసాధనతో పాటు.. 2029 ఎన్నికల్లో టీడీపీ భారీ విజయానికి నూతన కమిటీలు తిరుగులేని చోదకశక్తులుగా పనిచేస్తాయి : ప్రత్తిపాటి



**చిలకలూరిపేట ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** " లోకేశ్ సారథ్యంలో అవతరించిన తెలుగుదేశం 3.0 వెర్షన్ భవిష్యత్ లో రాజకీయపార్టీల నిర్మాణ తీరును మార్చే సరికొత్త క్రియేషన్ కానుంది. చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి దారి చూపితే.. లోకేశ్ ఆలోచనలు పాలనలో, పార్టీలో పారదర్శకత, వేగం పెంచుతాయి. టీడీపీ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ నారాలోకేశ్ నాయకత్వంలో పార్టీ క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతమవుతుంది. అదే సమయంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కేడర్ ను సమన్వయం చేయడం ద్వారా ముమ్ముందు నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి నిర్మాణంలో లోకేశ్ ప్రధాన భూమిక పోషించనున్నారు. పట్టుదల, క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయతీలకు మారుపేరైన కార్యకర్తలనే లాంచ్ పాడ్ ల అమరికతతో టీడీపీని లోకేశ్ మరింత శక్తివంతమైన పొలిటికల్ మిసైల్ గా మార్చనున్నారు. తెలుగుదేశం పార్టీ నూతన కమిటీల ఎంపికలో యువనాయకుడు, మంత్రి నారా లోకేశ్ సామాజిక న్యాయం, ప్రాంతీయ సమతుల్యత, మహిళా ప్రాతినిధ్యానికి సముచిత ప్రాధాన్యత కల్పించారు. కార్యకర్తే అధినేత.. కష్టేఫలి అన్న మాటల్ని ఆచరణలో పెట్టడం ద్వారా.. కార్యకర్తల కష్టం.. కన్నీరు.. కఠోరశ్రమ, ప్రాణత్యాగాలకు నిజమైన గుర్తింపు కల్పించారు. కొత్త కమిటీల ఎంపిక ద్వారా... 2029 ఎన్నికల్లో తిరుగులేని విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణుల సేవల్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని యువనేత నిర్ణయించారు. నూతన కమిటీల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యం పెంచిన లోకేశ్.. ఆయా వర్గాల సంక్షేమం. అభ్యున్నతికి టీడీపీ ఎల్లప్పుడూ కట్టుబడే ఉంటుందని స్పష్టమైన సంకేతాలిచ్చారు. యువరక్తంతో పసుపుపార్టీకి నూతన జవసత్వాలు అందించిన లోకేశ్.. ఆదినుంచి పార్టీకి అండగా ఉన్న అనుభవాన్ని, ఆలోచనల్ని పార్టీ పటిష్టత, నిర్మాణానికి బలమైన ఆదరువుగా నిలిపారు. పార్టీ కొత్త నాయకత్వం.. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో టీడీపీని రాష్ట్రంలోనే తిరుగులేని రాజకీయ శక్తిగా నిలపడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలి. స్థానిక ఎన్నికల్లో సాధించిన అనూహ్య విజయంతో.. పునర్విభజనతో పెరిగే శాసనసభ, పార్లమెంట్ స్థానాల్లో జరిగే 2029 ఎన్నికల్లో టీడీపీ విజయభేరి, జాతీయస్థాయిలో మారమోగాలన్నదే లోకేశ్ బలమైన ఆకాంక్ష. అదేవిధంగా అధినాయకుడు, రాష్ట్ర నాయకుడు అయిన చంద్రబాబు విజన్ 2047 లక్ష్యసాధనలోనూ టీడీపీ నాయకత్వం బలమైన చోదకశక్తిగా ఎదగాలి. టీడీపీ శ్రేణులు.. పార్టీ నిర్మాణం, బలోపేతంలో చూపే పట్టుదల.. నిబద్ధత.. నిజాయితీలను మిత్రపక్ష పార్టీల మైత్రిబంధం బలోపేతంలోనూ చూపాలన్నదే లోకేశ్ అభిలాష. ఇప్పటివరకు టీడీపీ సిద్ధాంతాలు.. అభివృద్ధి, సంక్షేమ నమూనాను కాపీకొట్టిన పార్టీలు నాయకులు... ఇకపై తమ పార్టీల నిర్మాణంలో లోకేశ్ ఐడియాలజీని అనుకరిస్తారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

# ప్రతి ఒక్కరి పేదల ఆకలి తీర్చే దిశగా అన్నా క్యాంటీన్

జిల్లా కలెక్టర్ విజయ సునీత స్వాగత పలికిన టిడిపి మహేష్ నాయుడు

**యర్రగొండపాలెం,చందు ఆర్ సి ఇంచార్జ్, ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** అన్నా క్యాంటీన్లు సామాన్య ప్రజల పాలిట వరమని మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత అన్నారు.బుధవారం నాడు యర్రగొండపాలెం పట్టణంలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ సునీత,కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి మరియు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్సన్ బాబు పాల్గొని ప్రారంభోతసావా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం పేద ప్రజలకు వరమని అన్నారు.ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 62 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. క్యాంటీన్ల నిర్వహకులు శుభ్రత,నాణ్యతను పాటించాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు మొత్తం 8.89 కోట్ల మంది అన్నా క్యాంటీన్లలో భోజనం చేస్తున్నట్లు తెలిపారు.అన్నా క్యాంటీన్లో భోజనం చేసే ప్రజలు వారి అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు.అదేవిధంగా ఈ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అనంతరం ఎర్రగొండపాలెం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లా కలను నెరవేర్చాడని,త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టును సైతం పూర్తి చేసి ఉమ్మడి ప్రకాశం జిల్లా వాసుల కలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందని తెలిపారు.అనంతరం కనిగిరి శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కేవలం 5రూపాయలకే రుచికరమైన పోషకాహారం అందించడంలో ప్రభుత్వానికి ఉన్న శ్రద్ధ



హర్షనీయం అన్నారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన అన్న క్యాంటీన్ లోనే సహపంక్తి భోజనం గావించారు.ఈ కార్యక్రమంలో మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్,ఎర్రగొండపాలెం తాసిల్దార్ మంజునాథరెడ్డి,ఎంపీడీవో శ్రీనివాసులు,నియోజకవర్గ కూటమి ప్రభుత్వ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో జీకే విద్యార్థుల ప్రతిభ



**మాచవరం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని జీకే జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచారు ఇంటర్ మొదటి సంవత్సరంలో మాచవరం మండలం వేమవరం గ్రామానికి చెందిన ఆతుకూరి శరణ్య 461 మార్కుల సాధించి మొదటి స్థానంలో నిలిచింది .అలాగే ద్వితీయ సంవత్సరంలో రేగులగడ్డ గ్రామానికి చెందిన కొండ బిబి 933 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచింది ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు జీకే విద్యా సంస్థల కరస్పాండెంట్ గంధం చెన్నకేశవులు విద్యాసంస్థల ప్రిన్సిపాల్ గంధం శ్యాం కుమార్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు

## వివాహ వేడుకల్లో వైఎస్ఆర్సిపి నాయకుల సందడి -- నూతన వధూవరులకు ఆశీర్వాదాలు



**తుగ్గలి ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండలానికి చెందిన రాజాపురం కుటుంబ వివాహ వేడుక గుత్తి రైల్వే ఇన్స్టిట్యూట్లో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వధూవరులు ఆనందంగా, ఐశ్వర్యంగా జీవించాలని ఆకాంక్షించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకకు హాజరైన అతిథులతో ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తుగ్గలి ఎంపీటీసీ రాజు, గిరిగెట్ల విష్ణువర్ధన్ రెడ్డి, నరేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎర్రిస్వామి, వడ్ల నాగార్జున, నేరేడు జిల్లా శేఖర్ తదితరులు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

## మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి ,ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని ఎల్ టి సి కేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆయా గ్రామపంచాయతీలో అవలంబించాలని డిపిఓ కేఎల్ ప్రభాకర్ అన్నారు. మండల కేంద్రమైన చెరుకుపల్లి ఎల్ టి సి కేంద్రంలో మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలు ముగింపు సమావేశంలో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో నివాస ప్రాంతాల నుండి తడి- పొడి చెత్త సేకరణ ఏ విధంగా చేయాలి, గ్రామస్తులకు ఏ విధంగా అవగాహన కల్పించాలి తద్వారా కలిగే ప్రయోజనాలను శిక్షణ కార్యక్రమాల్లో ఆయన వివరించారు. జిల్లాలోని పలు గ్రామాల నుండి 30 మందికి మూడు రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని మరో 30 మందికి నేటి నుండి మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన సిబ్బందికి పరీక్ష నిర్వహించి వారి యొక్క శిక్షణ పనితీరును అధికారులు ప్రశ్నలు ద్వారా తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామచంద్ర రావు, డిఆర్పి ఆమోస్ ,ఆర్ పి చక్రధర్, ఎఫ్ టి సి గణేష్, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## భారతదేశమే గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అరుణ్ కుమార్



**మాచవరం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** భారతదేశమే గర్వించదగ్గ మహోన్నతమైన గొప్ప వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక్కరిని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకొని మాచవరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత కాలనీలో భారీ బహిరంగ సభ నిర్వహించారు. సందర్భంగా గోళ్ల అరుణ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి దిశ నిర్దేశం చేసిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు ఈ దేశ ప్రజల కోసం తన కుటుంబాన్ని కూడా వదులుకొని త్యాగం చేసినా మహోన్నతమైన వ్యక్తి ఆయన అన్నారు జాతి కోసం కలసి పోరాడుదాం అని ఈ సందర్భంగా అరుణ్ కుమార్ అన్నారు మాజీ గ్రామ సర్పంచ్ రాగిణి నరేష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన వేడుకలు ప్రపంచ దేశాలలో జరుగుతున్నాయంటే ఆయన ఎంత గొప్ప వ్యక్తం అందరికీ తెలిసి ఉంటుందన్నారు ముందుగా బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి మాల మహానాడు అధ్యక్షులు అరుణ్ కుమార్ బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో రాగిడి సురేష్ బాల నేలపాటి నాగేశ్వరరావు పలువురు కాలనీవాసులు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పర్వత సురేష్



సంబరాలు జరుపుకుంటున్న టిడిపి కార్యకర్తలు



**శంఖవరం, ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీకి సామాన్య కార్యకర్త నుండి జిల్లా అధికార ప్రతినిధి వరకు సుమారు 30 ఏళ్ల కు పైబడి సేవలందించినందుకు గుర్తింపుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పర్వత సూర్యారావు (సురేష్)ను నియమించడం ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం శంఖవరంలోని పర్వత సురేష్ గృహం వద్ద పార్టీ నేతలు బొర్రా వాసు, వరప్రసాద్, కొల్లుబోయిన రాజు, భగవాన్, ఇసరపు వరప్రసాద్, పర్వత కృష్ణ ఆధ్వర్యంలో కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ... కేకులు, స్వీట్లు పంపిణీ చేసి, సురేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. సురేష్ రాజకీయ ప్రస్థానం 1993లో కార్యకర్తగా ప్రారంభమైన నాటినుండి నియోజకవర్గం పార్టీ సమన్వయ కమిటీ సభ్యునిగా, నియోజకవర్గం ప్రచార కార్యదర్శిగా, ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా, ప్రత్తిపాడు నియోజకవర్గ పార్టీ చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ గా, జిల్లా అధికార ప్రతినిధి గాను పలు పదవులు స్వీకరించారు. పార్టీ కష్ట కాలంలోనూ కార్యకర్తల వెంట ఉండి, పార్టీకి సేవలు అందిస్తూ వస్తున్న సురేష్ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు సమీపిస్తున్న ఇప్పటివరకు సామాన్య కార్యకర్తగానే పనిచేస్తూ వస్తున్నారు. దివంగత ఎమ్మెల్యే పర్వత చిట్టిబాబు పదవీకాలంలో ప్రతిపాడు మార్కెట్ కమిటీ అధ్యక్షునిగా అవకాశం వచ్చినప్పటికీ, చిట్టిబాబు మరణానంతరం జిల్లా పార్టీ కార్యదర్శిగానూ అవకాశం వచ్చినప్పటికీ రాజకీయ సమీకరణాల దృశ్య వాటిని చేపట్టకుండా పార్టీకి మాత్రమే సేవలందిస్తూ వస్తున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోనూ, శంఖవరం మండలంలోనూ టిడిపి సీనియర్ నేతగా ఉన్న పర్వత సురేష్ ను తెలుగుదేశం పార్టీ అధిష్టానం బుధవారం విడుదల చేసిన రాష్ట్ర వర్కింగ్ కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా నియామకంతో పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా పర్వత సురేష్ చరవాణిలో మాట్లాడుతూ పార్టీలో తన సేవలను గుర్తించి ఎమ్మెల్యే సత్యప్రభ ప్రోత్సాహంతో రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలను అప్పగించారని, పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలను శిరసా వహించి, ఏ బాధ్యత అప్పగించినా చేపడతానన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా తన నియామకానికి కృషి చేసిన పార్టీ యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే సత్యప్రభ, రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు, మాజీమంత్రి యనమల రామకృష్ణుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు లకు ధన్యవాదాలు తెలిపారు.

## సి.ఐ.టి.యు17వ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గంసి.ఐ.టి.యు రాష్ట్రం17వ మహాసభలో నంద్యాల జిల్లాల్లో నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో జీపు జాతర నందికొట్కూరు జూపాడుబంగ్లా మండలము ప్రచారం చేస్తూ పారుమంచాల గ్రామానికి సాయంత్రం చేరుకోవడం జరిగిందని ప్రజా నాట్యమండలి కళాకారులు అదేవిధంగా గోరంటి.వెంకన్న ప్రజా గాయకుడు ఎమ్మెల్సీతో పాటు మరికొందరు కళాకారులు హాజరవుతున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.కర్ణ,పి.పకీర్ సాహెబ్,ఓబులేసు సి.ఐ.టి.యు నాయకులు గోపాలకృష్ణ,వేణుగోపాలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సి.ఐ.టి.యు రాష్ట్ర మహాసభలో మన నంద్యాల జిల్లాల్లో మొట్ట మొదటిసారి నిర్వహించడం జరుగుతుందని,ఈ మహాసభలకు నాలుగు మూలల నుంచి కార్మిక సంఘాల అగ్రనాయకత్వం వస్తున్నారని,ఈ మహాసభల్లో కార్మిక రంగానికి జరుగుతున్న నష్టంపై రైతులకు జరుగుతున్న అన్యాయంపై ఉపాధి శ్రామికుల సమస్యలపై రాష్ట్ర అభివృద్ధిపై మూడు రోజులపాటు చర్చించి భవిష్యత్తులో సి.ఐ.టి.యు ప్రజాసంఘాలు నిర్వహించే పోరాటంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.అనంతరం మిడుతూరు మండలంలో జీపు జాతర కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు రాంబాబు,పరుకుభాష,తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫలితాలు.. మార్కులే జీవితం కాదు

పుల్లల చెరువు మండల టిడిపి అధ్యక్షుడు పొట్ల గోవిందు



**పుల్లల చెరువు ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** ఇంటర్ ఫలి తాల సమయంలో కొందరు విద్యార్థులు ఆందోళనకు గురయ్యే అవకాశం ఉంది. మార్కులు తక్కువ వచ్చినా, ఫెయిల్ అయినా అది జీవితానికి ముగింపు కాదని, ఓటమి అనేది విజయానికి తొలి మెట్టని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూచించినట్టు పుల్లల చెరువు మండలం టిడిపి అధ్యక్షుడు పొట్ల గోవిందు సూచిస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు పిల్లలకు మానసికంగా అండగా నిలవాలని, అవసరమైతే విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని తెలిపారు.అలాగే విద్యార్థులు మీరు అనుకున్నట్టుగా ఫలితాలు వస్తే సంతోషం, ఒకవేళ రాకపోయినా సరే ,కొన్నిసార్లు ఓటమి జీవితంలో మనకు అనేక పాఠాలు నేర్పిస్తుంది. మరింతఉన్నతంగాతయారవడానికి ఉపయోగపడుతుంది. కాబట్టి ఫలితం ఏ విధంగా వచ్చిన సానుకూలంగా స్వీకరించేలా మీ పిల్లలకు ధైర్యాన్ని నేర్పించండి. మరింత ప్రోత్సాహం అందించండి. ఈ నాలుగు రోజులు వారి వెంటే ఉండి వెన్నుతట్టండి

## తుగ్గలి అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమం



**తుగ్గలి ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని సీడీపీఓ లలిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి ఏడాది ఏప్రిల్ నెలలో నిర్వహించే ఈ పోషణ పక్వాడ కార్యక్రమాలు 15 రోజుల పాటు కొనసాగుతాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు తీసుకోవలసిన పోషకాహారం గురించి వివరించారు. అలాగే ఈరోజు థీమ్లో భాగంగా 0 నుండి 3 సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధిపై ప్రత్యేక అవగాహన కల్పించారు. చిన్నారుల మేధస్సు పెంపొందడానికి సరైన ఆహారం, పోషక విలువలు ఉన్న పదార్థాల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే పిల్లలలో బుద్ధి వికాసం కోసం ఆటలు, పాటలు, శారీరక చలనం వంటి కార్యకలాపాలు ఎంత ముఖ్యమో తెలియజేశారు. తల్లిదండ్రులు చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అంబిక, త్రివేణి, మహిళా పోలీస్ లక్ష్మి, ఏఎన్ఎం పద్మావతి, అంగన్వాడీ టీచర్లు కాంతమ్మ, రంజని, జయ, జ్యోతి, హెల్పర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర టీడీపీ కార్యదర్శిగా మరోసారి ఎంవీవీ ప్రసాద్ నియామకం.

హర్షం వ్యక్తం చేసిన నియోజక వర్గ టీడీపీ శ్రేణులు నాయకులు.

పార్టీ జాతీయ అధ్యక్షులు నారా లోకేష్,చంద్రబాబుకు కృతజ్ఞతలు.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా మరోసారి పాడేరు నియోజక వర్గ సీనియర్ నాయకులు రాష్ట్ర జీసీసీ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్ కు అవకాశం కల్పించటం పట్ల నియోజక వర్గ టీడీపీ శ్రేణులు నాయకులు పెద్దఎత్తున అభినందనలు తెలియజేస్తున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ కుమార్ గారికి పాడేరు నియోజక వర్గ టీడీపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు,శ్రేయోభిలాషులు పార్టీ కుటుంబ సభ్యుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు,శుభాభినందనలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు కొయ్యూరు మండల టీడీపీ పార్టీకి పార్టీ బలోపేతానికి, పాడేరు నియోజక వర్గంలో పూర్తి స్థాయిలో సాయి శక్తుల కృషి అభివృద్ధి పర్చేందుకు ఎంవీవీ ప్రసాద్ నియామకం ఎంతో అవసరమై ఉన్న నేపథ్యంలో జాతీయ స్థాయి అధ్యక్షులు, రాష్ట్ర మంత్రి లోకేష్ బాబు నిర్ణయం పట్ల సర్వత్రా అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో పార్టీ ప్రతిష్ట తో పాటు పార్టీ అభివృద్ధికి నూతన ఉత్తేజంతో తమ వంతు కృషి చేయాలని ఆశిస్తూ ఆకాంక్షిస్తూ ఎంవీవీ ప్రసాద్ కు కొయ్యూరు, జీకె వీధి, చింతపల్లి మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## పుదుచ్చేరి డి.జి.పి షాలిని సింగ్ యానాం ఎ.ఎస్.ఐ లకు ప్రశంసా పత్రంను అందజేసారు




**యానం ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** యానాం మెట్టకూరు మూడుతూముల వద్ద 30-11-25 న సుమారు 4 లక్షల రూపాయల నిషేధిత పొగాకు-ఖైనీ తదితర ఉత్పత్తుల ప్యాకెట్లను అక్రమంగా రవాణా చేస్తున్న టాటా వ్యాన్ ను చాకచక్యంగా పట్టుకున్న ఎ.ఎస్.ఐ లు పబ్బినీడి ఏసురాజు మరియు పబ్బినీడి ఏసుబాబు లకు పుదుచ్చేరి పోలీస్ డైరెక్టర్ జనరల్ రాష్ట్ర పోలీస్ దళాధిపతి డి.జి.పి షాలిని సింగ్ ప్రశంసా పత్రంను అందజేశారు... బుధవారం యానం సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఎస్పీ-లు కొయ్యా చిట్టిరాజు మరియు వరదరాజన్ ఈ సందర్భంగా పబ్బినీడి ఏసురాజు, పబ్బినీడి ఏసుబాబు లను సత్కరించడం జరిగినది...ఈ సందర్భంగా పలువురు పోలీసు అధికారులు మరియు స్నేహితులు ఏసుబాబు మరియు ఏసు రాజులు వారి విధినిర్వహణలో వారు తమవృత్తిని ఎంతో నైపుణ్యంతో చాకచక్యంగా నిర్వహించిన తీరు పట్ల పలువురు ప్రశంసలు కురిపించారు.

## సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన



**తుగ్గలి ఏప్రిల్ 15 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని మామిడికుంట గ్రామంలో అభివృద్ధి పనులకు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని టిడిపి సీనియర్ నాయకులు డీలర్ తిమ్మప్ప యాదవ్ అన్నారు. మంగళవారం మామిళ్ళకుంట గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించే సీసీ రోడ్లు నిర్మాణ పనులకు డీలర్ తిమ్మప్ప యాదవ్ శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు జరగాలని ఉద్దేశంతో సిసి రోడ్లను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఎందుకు సహకరించిన టిడిపి ప్రధాన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమప్ప యాదవ్, ఎడవల్లి తిమ్మప్ప, ఎల్లప్ప, నీలకంఠ, హనుమంతు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559